

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



1
వరంగల్ హనుమకొండ
జయశంకర్ భూపాలపల్లి జనగామ, మహబూబాబాద్ ములుగు
గురువారం 19.01.2023



జిల్లా ప్రజలందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలి

- జిల్లా కలెక్టర్ ఎస్ కృష్ణ ఆదిత్య







నవతెలంగాణ - ములుగు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాలలో జిల్లా ప్రజలందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ కృష్ణ ఆదిత్య అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. కంటి వెలుగు రెండో దశ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లాలో కంటి వెలుగు శిబిరాన్ని సీఎం కేసీఆర్ లాంఛనంగా ప్రారంభించారని, నేడు జిలాల్లో ఉదయం 9 గంటలకు కంటి వెలుగు శిబిరాలు ప్రారంభమవుతాయని అన్నారు. ఇందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని అన్నారు. జిల్లా జనాభా 2లక్షల85వేల76మందికి గాను 18 ఏండ్లు నిండిన వారు 1లక్ష20వేలమందికి పరీక్షలు నిర్వహించడం లక్ష్యం గా నిర్ణయించినట్టు తెలిపారు. జిల్లాలో 21టీంలను ఏర్పాటు చేసి 15 పీహెచ్‌సీల్లో రాయిని గూడెంలో-3, వెంకటాపురంలో-2, ఎదిరలో-2, మంగపేటలో-2 మిగతా సెంటర్లో ఒకటి చొప్పున టీంలను ఏర్పాటుచేసి 180 కంటి వెలుగు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. రోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారన్నారు. గ్రామాలలో ఇంటింటికి కంటి వెలుగు ఆహ్వాన పత్రికలు పంచుతున్నట్లు తెలిపారు. ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ అవసరమైన వారికి 15రోజుల్లో ఆశా సిబ్బంది ద్వారా ఇంటికే పంపించడం జరుగుతుందన్నారు. ఇప్పటికి 17,863 రీడింగ్ గ్లాసెస్ జిల్లాకు చేరుకున్నాయని, వీటిలో 50 శాతం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపించామన్నారు. శిబిరాలకు వచ్చే వారికి అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. రోజూ దాదాపు 80 నుండి 100 మందికి పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ అడిషనల్ కలెక్టర్లు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని తెలిపారు. కంటి వెలుగు పరీక్షకు వచ్చే వారు ఆధార్ కార్డు తెచ్చుకోవాలని అన్నారు. జిల్లాలో నిరుద్యోగంలో ఉన్న యువతను ప్రోత్సహించడానికి ప్రధానమంత్రి ఎంప్లాయిస్ జనరల్ ప్రోగ్రాం ద్వారా 50 లక్షల వరకు రుణాలు అందించనున్నట్లు తెలిపారు. పీఎంఈజీపి పథకం ద్వారా వ్యవసాయం సేవలు మినరల్ వాటర్ నిర్మాణరంగ ఆహార ఉత్పత్తుల తయారీ పరిశ్రమలకు ఆదరణ బాగుందని జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో యూనిట్లు ఏర్పాటు చేసుకుంటే ప్రయోజనం ఎక్కువగా ఉంటుందన్నారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య, డీపీఓ వెంకయ్య డీపీఆర్ఓ రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు ఆహ్వాన కార్యక్రమం

గణపురం : మండలంలోని చెల్పూర్ గ్రామంలో కంటి వెలుగు ఆహ్వాన కార్యక్రమంను సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు ప్రారంభించారు. ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలన్నారు. గ్రామస్తులు కంటి వెలుగులో వైద్య సేవలు చేపించుకొని కంటి అద్దాలు, అవసరమైతే ఆపరేషన్లు చేయించుకోవాలని సూచించారు. ఉపసర్పంచ్ ఎండీ రజియా, వార్డు సభ్యులు ఎండీ అంజాద్ పాషా, కల్లెపు రవీందర్, పంచాయితీ కార్యదర్శులు హేమంత్,రమేష్ ఆశ వర్కర్లు రజిత, సీఏలు శారదా, సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.

మహాదేవపూర్ : కంటి సమస్యలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం అని సర్పంచ్ శ్రీపతి బాబు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కంటి వెలుగు కార్యక్రమం పై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తొలి రోజు కంటి పరీక్షలు నిర్వహించుకోవడానికి 200 మందికి ఆహ్వాన పత్రాలు అందజేశారు .ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు సమాజంలో కంటి సమస్యలు లేకుండా చేయాలని ప్రభుత్వ సంకల్పం అని అన్నారు.గ్రామంలో కంటి చూపు సమస్య కావద్దనే,కంటి శిబిరాలు నిర్వహిస్తోందని వార్డుల వారీగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామ కార్యదర్శి రజినీ కాంత్‌రెడ్డి, ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు, వైద్యారోగ్య సిబ్బంది, అంగన్వాడీలు పాల్గొన్నారు.



దినసరి ఉద్యోగుల వేతనాలు పెంచాలి

ఐటీడీఏ పీఓకు యూనియన్ వినతి

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ఐటీడీఏ పరిధి గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్‌లో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్ల వేతనాలు కలెక్టర్ గెజిట్ ప్రకారం పెంచాలని, గెజిట్ విడుదల అయినా తేదీ నుండి ఏరియర్స్ చెల్లించాలని తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్ డైలీ వేజ్, ఔట్సోర్సింగ్ వర్కర్ల యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో బుధవారం ఐటీడీఏ పీఓ అంకిత్ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రత్నం రాజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం పీఆర్సీ ఇవ్వకపోయినా, పర్మినెంట్ చేయకపోయినా కనీసం జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు పెంచాలని అన్నారు. అనేక దఫాలుగా వినతిపత్రాలు అందజేశామన్నారు. పీఓ, కలెక్టర్, ఐటీడీఏ డీడీలు స్పందించి గెజిట్ అమలుకు పూనుకోవాలని అన్నారు. అలాగే పీఎఫ్, ఈఎస్ఐ ప్రమాద భీమా సౌకర్యం లేదని, అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సారిబాబు, భాగ్యలక్ష్మి, విజయలక్ష్మి, జయలక్ష్మి, కమల, సంతోష, గున్నమ్మ, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



బాలలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు

జిల్లా సంక్షేమ అధికారి ఈపి ప్రేమలత

నవతెలంగాణ -తాడ్వాయి

బాలలను పనిలో పెట్టుకునే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా సంక్షేమ అధికారి ఈపి ప్రేమలత, స్థానిక ఎస్సై వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని మేడారంలో ఆపరేషన్ స్మైల్‌లో భాగంగా బుధవారం బాల కార్మిక నిర్మూలన పై అవగాహన కార్యక్రమం జిల్లా బాలల పరిరక్షణ విభాగం, పోలీస్, పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రేమలత మాట్లాడుతూ... 2015 నుంచి ఏటా జనవరి, జూలై నెలలో ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విస్తతంగా తనిఖీలు నిర్వహించి తప్పిపోయిన భిక్షాటన చేస్తున్న, వదిలిపెట్టిన బాలలను గుర్తించి, 18 సంవత్సరాలలోపు బాలలు పని ప్రదేశాల్లో ఉంటే సంబంధిత యజమానులపై కఠిన చర్యలు తీసుకుని తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి అప్పగిస్తున్నట్లు తెలిపారు. లేదంటే పునరావాస కేంద్రాలకు తరలించనున్నట్లు తెలిపారు. మినీ మేడారం జాతర, మహా జాతర సమయంలో గానీ వలస వస్తున్న వారు వారి పిల్లల ద్వారా భిక్షాటన చేపించడం జరుగుతుందని, పరిసరాల గ్రామస్తులు 1098కు సమాచారం అందించాలన్నారు. ఎస్ఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బాలలు పనిలో కాదని బడిలో ఉండాలని అన్నారు. దీనికి అందరూ సహకరించాలన్నారు. మేడారం మినీ జాతరలో నిర్వహించే ప్రతి షాప్‌లో 'మా షాపులో బాల కార్మికులు లేరు' అనే బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. డీసీపీఓ ఓంకార్ మాట్లాడుతూ బాల కార్మికులు లేని మేడారంగా తీర్చిదిద్దాలన్నారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ విజయ, బాండెడ్ లేబర్ కమిటీ సభ్యుడు ప్రణయ్, పంచాయతీ కార్యదర్శి సతీష్, సోషల్ వర్కర్ జ్యోతి, చంటి, మేడారం షాపుల యజమానులు పాల్గొన్నరు.



ఉద్యోగుల హాజరు నమోదు
పకడ్బందీగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో వివిధ శాఖలలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగుల, అధికారుల హాజరు వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా జిల్లా అధికారులను ఆదేశించారు .ప్రభుత్వ ఉద్యోగుల పనితీరు, సాధించాల్సిన లక్ష్యాలు, ప్రజలకు అందించే సేవలు తదితర అంశాల పై బుధవారం జిల్లా అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లాలోని పలు శాఖలలో అధికారులు కార్యాలయాలకు సకాలంలో రావడంలేదని, విధులను నిర్వహణలో నిర్లక్ష్యం వ్యక్తం చేస్తున్నారని తన దృష్టికి వచ్చిందని అన్నారు. నూతన సంవత్సరం నుంచి నిర్లక్ష్యం వీడి పకడ్బందీగా విధులు నిర్వహించేందుకు ప్రతి శాఖలోని సిబ్బందికి అధికారులకు బయోమెట్రిక్/అటెండన్స్ యాప్ ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల హాజరు వివరాలను ఇక నుంచి బయోమెట్రిక్ విధానం గానీ యాప్ ద్వారా ప్రతి రోజూ జిల్లా అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. జిల్లాలో ఉన్న ప్రతి ఉద్యోగి చేస్తున్న పనికి సంబంధించిన వివరాలు ప్రతి నెలా నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు సమర్పించాలని అన్నారు. ప్రతి శాఖ పరిధిలో దీర్ఘకాలం నుండి హాజరు కాని వారి వివరాలు అధికారులకు సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ మహేష్ బాబు, ఈ డీ ఎం శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



92 సూక్ష్మ తరహా వ్యాపార యూనిట్లు
మంజూరు : జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య

నవతెలంగాణ - ములుగు

జిల్లాలో షెడ్యూల్ కులాల అభ్యున్నతి కోసం షెడ్యూల్ కులాల సహకార సేవ లిమిటెడ్ ద్వారా 92 సూక్ష్మ తరహ వ్యాపార యూనిట్లు మంజూరు అయ్యాయని జిల్లా కలెక్టర్ ఎస్ కృష్ణ ఆదిత్య పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవన్‌లో ఎస్సీ కులాల లబ్దిదారులకు కలెక్టర్ చేతుల మీదుగా 13 మందికి సుమారు 35,400 విలువగల రెండు టైలరింగ్ మిషన్లు అందజేశారు. రూ.14వేల400 విలువైన డీడీని లబ్దిదారుల పేరిట అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో షెడ్యూల్ కులాల అభ్యున్నతి కోసం షెడ్యూల్ కులాల సేవా సంస్థ లిమిటెడ్ ద్వారా అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. మంజూరైన యూనిట్లు ఒక్కొక్కటి రూ. 50 వేల చొప్పున మొత్తం రూ.49.90 లక్షలు మంజూరైనట్టు తెలిపారు. పాడి గేదెల యూనిట్‌కు అదనంగా రూ.10వేలు మంజూరు చేశామన్నారు. పాడి గేదెల యూనిట్లు 39, టైలరింగ్ 18, గాజుల యూనిట్లు 7, ఇతర 28 గాను మొత్తం 92 యూనిట్లు మంజూరు చేశామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తులా రవి, తదితర అధికారులు పాల్గొన్నారు.

యూత్‌కు అండగా ఉంటా : సర్పంచ్


నవతెలంగాణ - ములుగు

గ్రామా ప్రజలకు అందుబాటులో ఉండే యూత్ కు అండగా ఉంటానాని కాసిందేవిపేట సర్పంచ్ మహమ్మద్ అహ్మద్ పాషా తెలిపారు. డైనమిక్ యూత్ కమిటీ సభ్యులు బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో డైనమిక్ యూత్ సభ్యులు చేస్తున్న పనులను కొనియాడారు. గ్రామంలో త్వరలో అంబెద్కర్ విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. అనంతరం డైనమిక్ యూత్ అధ్యక్షులు జైపాల్ మాట్లాడుతూ.. యూత్ కమిటీకి హాల్ నిర్మించివావ్వలని సర్పంచ్‌ను కోరారుఈ కార్యకంలో కమిటీ ఉపాధ్యక్షులు కనకం రంజిత్, కార్యదర్శ జన్ను దినేష్, కోశాధికారి జన్ను ప్రసాద్, కొంపెల్లి విజయ్,సలహాదారులు రాజేందర్, శివాజీ, కమిటీ సభ్యులు రాజు, శ్రీకాంత్, కవ్వంపేళ్ళి శ్రీకాంత్, చంచు కిశోర్,సంపత్, తదితరులు పాల్గొన్నారు.

వర్తక సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాస్ ఎన్నిక

నవతెలంగాణ-గణపురం





గణపురం మండలం చెల్పూర్ లోని జాతీయ రహదారి పై ఉన్న వాణిజ్య వ్యాపారుల శ్రీ శ్రీనివాస వర్తక సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో వీరవేని శ్రీనివాస్ 27 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. బుధవారం వర్తక సంఘం ఆధ్వర్యంలో ఎన్నికలు జరగగా వీరవేని శ్రీనివాస్, బొడిగ చంద్రమౌళి ఎన్నికల్లో పోటీ చేశారు. శ్రీనివాస్‌కు 109 ఓట్లు పడగా బొడిగ చంద్రమౌళికి 82 ఓట్లు పడ్డాయి. దీంతో శ్రీనివాస్ 27 ఓట్ల మెజార్టీతో గెలుపొందాడు. గెలుపొందిన శ్రీనివాస్‌ను వర్తక సంఘం సభ్యులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

కార్పొరేటర్‌పై కబ్జా కేసు... ఇరకాటంలో దాస్యం

నవతెలంగాణ-హన్మకొండ



వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ప్రధాన అనుచరుడు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఏడవ డివిజన్ కార్పొరేటర్ వేముల శ్రీనివాస్‌పై హనుమకొండ పోలిస్‌స్టేషన్‌లో భూకబ్జా యత్నం కింద కేసు నమోదయింది. ప్రైవేటు ల్యాండ్ మీదకు వెళ్లి బాధితులను భయభ్రాంతులను గురి చేసిన ఘటనలో శ్రీనివాస్ అతని అనుచరులపై హనుమకొండ పోలీసులు కేసు నమోదు చేశారు. అధికార పార్టీ నాయకులు అనేక భూకబ్జాలకు పాల్పడుతున్నారని కొంతకాలంగా ప్రధాన ప్రతిపక్షాలైన కాంగ్రెస్, బీజేపీలు తీవ్రస్థాయిలో ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో ఈ ఘటనతో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ ఇరకాటంలో పడ్డారు. హనుమకొండ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... హనుమకొండలో నివాసముంటున్న మహిళ ఎన్ సునిత 2010లో పెద్దమ్మ గడ్డ పరిధి కాకతీయ కాలనీలో 2100 చదరపు గజాల భూమిని కొనుగోలు చేశారు. కొద్దికాలం క్రితం అందులో 1500 గజాల స్థలాన్ని విక్రయించారు. మిగతా 600 గజాల స్థలంలో ఇంటిని నిర్మించుకునేందుకు కొద్దికాలం క్రితం జీడబ్ల్యుఎంసి నుండి అనుమతులకు కూడా దరఖాస్తు చేసుకున్నారు. ఇంతలోనే ఈ భూమిపై కార్పొరేటర్ శ్రీనివాస్ కన్నేసారని బాధితులు వాపోతున్నారు. ఈ భూమిని తనకే విక్రయించాలని కొంతకాలంగా సునీత దంపతులపై పలు మార్లు బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపిస్తున్నారు. ఈ మధ్యనే కొందరు మధ్యవర్తుల సహాయంతో ఇంటికి పిలిపించుకుని వార్నింగ్ ఇచ్చినట్లు చెప్పారు. అయితే ఈ భూమి తన రెక్కల కష్టంతో కొన్నామని ప్రాణాలు పోయినా అమ్మే ప్రసక్తే లేదని నిర్మొహమాటంగా చెప్పామని అన్నారు. అయితే కార్పొరేటర్ అధికార పలుకుబడితో వేరే సర్వే నెంబరు ఉన్న భూమిపత్రాలు చూపుతూ ఇదే భూమి తనదని 2022లో తాను కొనుగోలు చేశామంటూ అనుచరులతో సైట్ మీదకు వచ్చి హంగామా చేశారు. దీంతో భయపడిన బాధితులు తన స్థలం చుట్టూ ప్రహరీ నిర్మాణం కూడా చేసుకున్నారు. ఈ నెల 13న అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తుల సాయంతో ప్రహరీ కూల్చి వేయడంతో బాధితురాలు మర్నాడు హనుమకొండ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు మూడు రోజులపాటు పూర్తి సమాచారం సేకరించి ఇరువర్గాల వద్ద ఉన్న భూమిపత్రాలను పరిశీలించారు. ఫేక్ డాక్యుమెంట్లతో బాధితులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని నిర్ధారించుకున్న పోలీసులు కార్పొరేటర్ పై కేసు నమోదు చేశారు.

వేముల శ్రీనివాస్ పై పలు ఆరోపణలు

బిల్డర్‌గా వేముల శ్రీనివాస్ కొనసాగుతూ రాజకీయంగా ఒక కీలక ప్రజా ప్రతినిధి అండదండలతో అనేక భూ వివాదాల్లో తల దురుస్తున్నారు. గతంలో కూడా కాంప్లెక్స్ విషయంలో అక్రమంగా వేలంలో తక్కువ రేటుకు దక్కించుకున్నట్టుగా ఆరోపణలు వచ్చాయి. హనుమకొండ ప్రాంతంలో ఎక్కడ ఖాళీ జాగ కనపడితే ఖతమే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఈ సంఘటనలో స్వయంగా కొత్తగా వచ్చిన సిపినే దర్యాప్తు చేస్తుండడంతో ఇప్పటికైనా న్యాయం జరుగుతుందని బాధితులు ఆశపడుతున్నారు. ఇంకా అనేకమంది బాధితులు కార్పొరేటర్‌పై ఫిర్యాదు చేయడానికి సిద్ధపడుతున్నారని తెలుస్తుంది.

గుడిసె వాసులకు అండగా ఉంటాం

- ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి దబ్బగట్ల లక్ష్మయ్య



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల పరిధి పస్రా గ్రామంలో 109 సర్వే నెంబర్‌లోని ప్రభుత్వ భూమిలో నిరుపేదలు గిరిజనులు, దళితులు, పేద బలహీన వర్గాలు ఇళ్ల స్థలాల కోసం గుడిసెలు వేసుకొని పోరాటం చేస్తున్న గుడిసె వాసులకు ఆదివాసీ గిరిజన సంఘం అండగా ఉంటుందని సంఘం జిల్లా కార్యదర్శి దబ్బగట్ల లక్ష్మయ్య అన్నారు. బుధవారం పస్రా గ్రామంలో సర్వేనెంబర్ 109లోని ప్రాంతం 5వ షెడ్యూల్ కిందికి వస్తుందని, దీనికి అగ్రవర్ణాలకు పట్టాలు ఇచ్చే అవకాశం లేదని అన్నారు. దొంగ కాగితాలతో అక్రమ పట్టా చేయించుకున్న పుల్యాల కృష్ణారెడ్డి వసంత పై ఐటిడిఏ కోర్టుకు వెళ్లి పేదలకు భూములు ఇప్పించే ప్రయత్నం చేస్తామని భరోసా ఇచ్చారు. 30 సంవత్సరాలుగా పేదలు అనేక కేసులు నిర్బంధాలు ఎదుర్కొని ఈ భూమిని కాపాడారని గుర్తు చేశారు. ఈ భూమిని పేదలు వదులుకోవద్దని, నిరంతర పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనులపై కేసులు పెట్టిస్తున్న అగ్రవర్ణాల పుళ్యాల కష్టారెడ్డిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాయం శారద, గొంది రాజేష్, జిమ్మ జ్యోతి, తోకల సువర్ణ, అంబాల మురళి, అంబాల పోశాలు, జిట్టబోయిన రమేష్, ఎర్రబెల్లి స్వరూప లావుడియా అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా బండరాళ్ళను తరలించిన గుత్తేదారుపై చర్యలు తీసుకోవాలి

- రేంజర్ కు వినతిపత్రం అందజేసిన ప్రజాసంఘాలు



నవతెలంగాణ-మల్హర్‌రావు

సహజ సంపదైన బెండడు, బండరాళ్ళను అక్రమంగా చెక్ డ్యామ్ నిర్మాణం కోసం తరలించిన గుత్తేదారుపై చర్యలు తీసుకొని, డంపింగ్ చేసిన 50 ట్రాక్టర్ల బండరాళ్లను సీజ్ చేయాలని ప్రజా సం ఘాల నాయకులు అక్కల బాపు యాదవ్, పీక కిరణ్ బుధవారం కొయ్యుర్ రేంజర్ కిరణ్ కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అధికారుల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా తరలిస్తున్న సంబంధించిన అధికారులు ఇప్పటికి చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. సహజ సంపదను కాపాడాల్సిన రెవెన్యూ, ఫారెస్ట్, మైనింగ్,పోలీస్ అధికారులు మౌనం పాటించడంలో అంతర్యమేమిటో చెప్పాలన్నారు. గుత్తేదారు 50 ట్రాక్టర్ల బెండడు, బండరాళ్ళను కొయ్యుర్-మల్లారం ప్రధాన రహదారి ప్రక్కన తవ్వకాలు చేపట్టి మానేరు వద్ద డంపింగ్ చేశాడని చెప్పారు. అధికారులకు చిత్తశుద్ధి ఉంటే డంపింగ్ చేసిన బండరాళ్లను వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఫారెస్ట్ నుంచి టిప్పర్లు, ట్రాక్టర్లు వెళ్ళేందుకు పారెస్ట్ అధికారులు అనుమతులు ఇవ్వకుండా ట్రెంచ్ కొట్టాలని విజ్ఞప్తి చేశారు. తద్వారా అక్రమ మట్టి,బెందడు,రాళ్ళ రవాణా ను అరికట్టవచ్చని అన్నారు. అటవీప్రాంతంలో ప్రధాన రహదారి ప్రక్కన బెందడు,పెద్దపెద్ద బండరాళ్లను ట్రాక్టర్ల ద్వారా రిజర్వ్ ఫారెస్ట్ నుంచి చిన్న ఓదాల- మల్లారం మానేరుపై నిర్మిస్తున్న చెక్ డ్యామ్ నిర్మాణానికి కాంట్రాక్టర్ తరలిస్తూ లక్షలు గడించేందుకు పన్నాగం పన్నాడని వివరించారు.

మేడారం మినీ జాతరకు నిరంతర విద్యుత్ వెలుగులు

- పనులు ప్రారంభించిన ఎన్పీడీసీఎల్ డీఈ పులుసం నాగేశ్వరరావు



నవతెలంగాణ-తాడ్వాయి

వచ్చేనెల ఫిబ్రవరి 1 నుండి 4 వరకు జరుగు మినీ మేడారం జాతరకు (మండెమేలిగే పండుగ) మేడారంలో నిరంతరాయంగా విద్యుత్ వెలుగులు అందించడానికి ములుగు జిల్లా ఎన్పీడీసీఎల్, డీఈ పులుసం నాగేశ్వరరావు, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక ఏఈ వేణుకుమార్ ఆధ్వర్యంలో విద్యుత్ పనులు ప్రారంభమయ్యాయి. నూతనంగా 10 ట్రాన్స్ఫార్మర్లను అమర్చున్నారు. అందులో భాగంగా బుధవారం మేడారం రెడ్డిగూడెం ప్రాంతాల్లో కొత్త ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేశారు. విద్యుత్ సంబంధించిన చిన్న చిన్న మైనర్ రిపేర్లు, ట్రాన్స్ఫార్మర్లు, లైటింగ్ సిస్టం, తదితర విద్యుత్ పనులు ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. గద్దెల ప్రాంతంలో గల ట్రాన్స్ఫార్మర్ను అమర్చారు. విద్యుత్ అధికారులు ఎండోమెంట్ అధికారులతో కలిసి మేడారం పరిసర ప్రాంతాలు పరిశీలించి ముమ్మరంగా విద్యుత్ సమస్యలను పరిష్కారిస్తున్నారు.

విద్యుత్ అంతరాయం

మినీ మేడారం జాతర విద్యుత్ సౌకర్యాల కోసం విధులు నిర్వహిస్తున్న దష్ట్యా మేడారం ప్రాంతంలో గల మేడారం, కొత్తూరు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో గల మేడారం ఊరటం నాగలాపురం వెంగళపురం కాలవపల్లి బయ్యక్కపేట గ్రామపంచాయతీ పరిధి గ్రామాల్లో ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ఫీడర్ల మరమ్మతులు చేపడతున్నామని ఏఈ వేణుకుమార్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు తమకు సహకరించాలని కోరారు.



బస్వారెడ్డి టౌన్‌షిప్‌లో గందరగోళం

- అధికారుల సమన్వయ లోపంతో రూ.2 కోట్ల నష్టం
- న్యాయం చేయలని బాధితుల వేడుకోలు

నవతెలంగాణ-హసన్‌పర్తి


గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ఎర్రగట్టుగుట్ట బస్వారెడ్డి టౌన్‌షిప్‌లో గందరగోళం నెలకొంది. కుడా అప్రూవల్ ఉందోలేదోనని బాధితులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. డీపీ నెంబర్ ప్రకారం బస్వారెడ్డి టౌన్‌షిప్‌లో ప్లాట్లు చేయాల్సి ఉండగా నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా అనుమతులిచ్చారనే ఆరోపణలొస్తున్నాయి. డీపీ నెంబర్ రివిజన్ పేరుతో మరిన్ని ప్లాట్ల విక్రయాలు జరిగినట్లు స్వయంగా కార్పొరేషన్ కుడా అధికారులే బాహటంగా చెబుతున్నారు. అయితే ఎంతో కాలంగా ఇక్కడా ప్లాట్లు కొనుగోలు చేసిన వారు ఇండ్ల నిర్మాణం కోసం సంబంధిత అధికారుల అనుమతితో నిర్మాణాలు కూడా చేపట్టారు. ఇండ్ల నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్న వారు కొంత మంది ఇంకా నిర్మాణాలు చేపడుతున్నారు. 2017 ప్లాన్ ప్రకారం నిర్మాణాలు చేపడుతున్నప్పటికి ప్రస్తుతం కొంత మంది అధికారులు 2020-2040 అప్రూవల్ ప్లాన్ ప్రకారం ఇండ్ల నిర్మాణాలు చేపట్టాల్సి ఉందని సంబంధిత అధికారులు చెబుతున్నట్లు బాదితులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. అప్పుడు అనుమతులిచ్చిన కుడా, కార్పోరేషన్ అధికారులే బుధవారం బస్వారెడ్డి టౌన్‌షిప్‌లో నూతనంగా నిర్మాణాలు చేపడుతున్న ఇండ్ల నిర్మాణాలు కూల్చివేసినట్లు బాధితులు పేర్కొన్నారు. అన్ని అనుమతులిచ్చి ప్రస్తుతం విజిలెన్స్ అధికారుల ఒత్తిళ్లకు తలొగ్గి నూతన నిర్మాణాలను కూల్చివేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. కుడా, కార్పోరేషన్ అధికారులు సమన్వయంతో పనిచేస్తే నష్టం జరిగి ఉండేది కాదని భావిస్తున్నారు. బుధవారం కార్పోరేషన్ అధికారులు బస్వారెడ్డి టౌన్‌షిప్‌లో రెండు భవనాలు, రెండు షెడ్లను కూల్చివేయడం వల్ల సుమారు రూ.2 కోట్ల ఆస్తి నష్టం జరిగిందని కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఇప్పటికైన కార్పొరేషన్, కుడా అధికారులు సమన్వయంతో పనిచేసి కుడా అప్రూవల్ ప్లాట్లు, కుడా అప్రూవల్ లేని ప్లాట్లు గుర్తించి ఆయా ప్రాంతాలలో సంబంధిత అధికారులు హద్దులకు సంబంధించి బోర్డులు, పార్క్ స్థలాలు, రోడ్లు, డ్రైనేజీ స్థలాల రూట్ మ్యాప్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైన కమిషనర్ దీనిపై విచారణ జరిపి బాద్యులైన కుడా, కార్పోరేషన్ అధికారులపై విచారణ జరిపి న్యాయం చేయాలని బాదితులు వేడుకుంటున్నారు. ఈ విషయంపై టీపీఓ శ్రావణిని ఫోన్‌లో సంప్రదించగా అందుబాటులోకి రాకపోవడం గమనార్హం.


కాంగ్రెస్ మహిళ గ్రామశాఖ ఎన్నిక

నవతెలంగాణ-మల్హర్‌రావు



జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎంపీపీ చింతలపల్లి మల్హర్‌రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని వల్లేంకుంట కాంగ్రెస్ పార్టీ మహిళ గ్రామశాఖ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నట్లుగా మండల మహి ళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొండ రాజమ్మ తెలిపారు. అధ్యక్షురాలుగా ఎడ్ల పోషక్క, ఉపాధ్యక్షురాలుగా వేల్పుల కమల, కోశాధికారిగా మెట్టు రమ, సం యుక్తకార్యదర్శిగా మంచినీళ్ల పోషక్క, సలహదారులుగా బోడ ఎల్లమ్మ, గడిపెళ్లి మల్లక్క, నంది బాలమ్మ, కార్యవర్గ సభ్యులుగా గడ్డం ప్రమీల, బంటు ముత్తక్క, లక్ష్మీ రాజమ్మ,రమ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శనిగరం రమేష్, ఎంపీటీసీ ఏనుగు నాగరాని లక్ష్మీనారాయణ, నాయకులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక




యాసంగి పంట నమోదు చేసుకోవాలి

• జిల్లా వ్యవసాయశాఖ అధికారి గౌస్ హైదర్

నవతెలంగాణ -తాడ్వాయి

ప్రతి రైతు మండల వ్యవసాయ శాఖ అధికారి ఆధ్వ ర్యంలో పంట నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి గౌస్ హైదర్ తెలిపారు. బుధవారం మండలం లోని కౌశెట్టివాయి, నర్సాపూర్ (పిఏ) గ్రామాలలో యాసంగి పంటలను బుధవారం స్థానిక వ్యవసాయ శాఖ అధికారి కోరిక జై సింగ్ ఆధ్వర్యంలో నర్సాపూర్ సర్పంచ్ మంకిడి నర్సింహా స్వామితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పీఎం కిసాన్‌కు సంబంధించి బ్యాంకు ఖాతా నెంబర్ కు, ఆధార్ కార్డు అనుసంధానం చేసుకుని ఈ-కేవైసీ చేసుకోవాలన్నారు. వరి నారుమడుల్లో మిడతల నివారణకు యజమాన్య పద్ధతులు పాటించాల న్నారు. వరి ఎకరానికి నాలుగు టన్నుల పశువుల ఎరువును వాడాలన్నారు. దుక్కిలో 150- 200 కేజీల కింగల్ సూపర్ పాస్ఫేట్ వాడాలని సూచించారు. యూరియా ఎకరాకు 40 కేజీలు, న్యూ రేట్ ఆఫ్ పొటాష్ ను ఎకరాకు 30 కేజీలు వాడాలని తెలిపారు. ఆఖరి దుక్కిలో ఎకరాకు 20 కేజీల జింకు పాస్ఫేట్ తప్పకుండా వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు జీజే రవికుమార్, భవాని, రైతులు తదితరులు పాల్గొన్నారు.





గట్టమ్మ గుడి వద్ద ఆలయ శుద్ధిపండగ

నవతెలంగాణ - ములుగు

ఆదివాసీ నాయకపోడు జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్ ఆధ్వర్యంలో బుధవారం గట్టమ్మ గుడి వద్ద శుద్ధి పండగ పూజా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కొత్త సురేందర్ మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే అతిపెద్ద మహాజాతర మేడారం సమ్మక్క- సారలమ్మ జాతరను పురస్కరిం చుకొని గట్టమ్మ దేవాలయం వద్ద ఈ పండగ చేయడం ఆనవాయితీగా వస్తోందన్నారు. జనవరి 25న ఈ కార్యక్రమం నిర్వహినున్నట్టు తెలిపారు. ఆదివాసి నాయకపోడ్ గట్టమ్మ ప్రధాన పూజారి కొత్త సదయ్య ఇంటి నుండి గట్టమ్మ దేవాలయం వరకు రెండు కిలోమీటర్ల మేర పాదయాత్రతో బయలు దేరి బోనం సమర్పిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయక పోడు గట్టమ్మ ప్రధాన పూజారులు కొత్త సదయ్య, అరిగెలసమ్మయ్య ఆకుల పుల్ల య్య, కొత్త రమేష్, కొత్త రవి, చిర్ర మహేష్ ,ఆకుల రాజు బొట్లపల్లి మల్లయ్య, కొత్త నరేష్, కొత్త నీలయ్య, ఆచ్చ రాజు, చిర్ర మహేందర్, చిర్ర మురళి, బొడ్డు లక్ష్మి, చిర్ర స్రవంతి, చిర్రా రాణి, కొత్త నిర్మల తదితరులు పాల్గొన్నారు.



ఎస్టీ ఎంప్లాయిస్ క్యాలండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ - ములుగు

జిల్లా కలెక్టర్ కార్యాలయ అవరణలో బుధవారం అఖిలభారత ఆదివాసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర సలహాదారుల మండల డైరెక్టర్ కేతిరి క్రాంతి, జిల్లా జేఏసీ చైర్మన్ ముంజాల బిక్షపతి గౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య హాజరై ఎస్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆఫ్ ఆల్ ఇండియా-2023 క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు పోరిక శ్యామల నాయక్, బిజెపి అధికార ప్రతినిధి తాటి కష్ణ, సాయి ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు నెమలి నరసయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మరాఠి రవీందర్, ఎంఎస్ఎఫ్ నియోజకవర్గ ఇన్చార్జి జన్ను రవి మాదిగ, తదితరులు పాల్గొన్నారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలానికి చెందిన కె.బాలయ్యకు రూ.14500, ఏ సమ్మక్కకు రూ. 20000, స్వరూపకు రూ.10000, నాగేంద్రకు రూ.15000, సారయ్యకు రూ.34000, సమ్మయ్య కు రూ.60000 వేల విలువైన సీఎం సహాయనిధి చెక్కులను బుధవారం జెడ్పీ చైర్మెన్లు పుట్ట మదూకర్ జక్కు శ్రీహర్షిని-రాకేష్ అందజేశారు. ఈ కార్యక్ర మంలోఎంపీపీ రాణిబాయ్, మండల అధ్యక్షులు లింగపల్లి నివాసరావు, యూత్ మండల అధ్యక్షులు అలీమ్‌ఖాన్, సర్పంచ్ బాబు, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



చెక్‌డ్యాం నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని చిన్నతూండ్ల గ్రామ పరిధి అరేవాగుపై రూ.2.20 కోట్ల ప్రభుత్వ నిధులతో చెక్ డ్యామ్ నిర్మాణం కోసం బుధవారం ఎంపీపీ చింతలపల్లి మల్హర్‌రావు, సర్పంచ్ పులిగంటి మమత నర్సయ్య భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడారు. చెక్ డ్యామ్ నిర్మాణ పనుల్లో గుత్తేదారు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగంగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈ మధుసుధన్, జేఈ రంజిత్‌కుమార్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



ఖమ్మం సమావేశానికి తరలిన నాయకులు

నవతెలంగాణ-గణపురం

ఖమ్మంలో బుధవారం నిర్వహించిన బీఆర్ఎస్ భారీ బహిరంగ సభకు గణపురం మండలం నుండి నాయకులు తరలివెళ్లారు. మండల శాఖ అధ్యక్షుడు పోలుసాని లక్ష్మీనరసింహారావు, సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణ చంద్ర రెడ్డి. సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు, చెరుకు కుమారస్వామి, శ్రీనివాస్, ఉప సర్పంచ్ పోతర్ల అశోక్, గ్రామ కమిటీ అధ్యక్షుడు గుర్రం తిరుపతి గౌడ్, మార్త శ్రీనివాస్, సోషల్ మీడియా నాయకులు వీసం భరత్ రెడ్డి, హఫీజ్, దౌడు రమేష్, బోయిని సాంబయ్య. తదితరులు పాల్గొన్నారు.



ఎస్సీ వర్గీకరణపై స్పష్టమైన వైఖరి ప్రకటించాలి

• ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బట్టు విజయకుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి

ఎస్సీ వర్గీకరణపై కేంద్ర బీజేపీ ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ప్రకటించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బట్టు విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీజేపీ అధికారం లోకి వచ్చి 8ఏండ్లు అయినా ఎస్సీ వర్గీకరణలో నిర్లక్ష్య ధోరణి సరికాదన్నారు. రాబోయే రోజుల్లో కేంద్రంతో తాడో పేడో తెలుసు కోనేందుకు మరో యుద్ధం చేసేందుకే ఎమ్మార్పీఎస్‌తో పాటు అనుబంధ సంఘాలు సిద్ధమవుతున్నాయని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ సాధన కోసం శాంతియుతంగా ,ప్రజాస్వామికంగా 28 ఏండ్లుగా మాదిగ జాతి చేస్తున్న పోరాటం దేశ చరిత్రలో ఆమోఘమైనదని అన్నారు. ఇప్పటికైనా బీజేపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. పలు సమస్యల డిమాండ్ల సాధనకు నేడు జిల్లా కేంద్రంలో జరిగే కార్యకర్తల సమావేశానికి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు దొర్నల భరత్, రేణుకుంట్ల లడ్డు, బోడికల శ్రీకాంత్ ,నవీన్, పవన్ ,తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌టీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడిగా కుమారస్వామి



నవతెలంగాణ-భూపాలపల్లి

వైఎస్సార్‌టీపీ జయశంకర్ భూపాలపల్లి బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడిగా నడిగొట్టి కుమారస్వామిని నియమించినట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రానికి చెందిన కుమారస్వామి పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తుండడంతో గుర్తించి జిల్లా అధ్యక్షుడిగా నియమించడం జరిగిం దన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల కుల గణన చేపట్టడం లేదన్నారు. అధిక శాతం ఉన్న బీసీలు రాబోయే ఎన్నికల్లో క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. ప్రతి గ్రామంలో మండలాల్లో బీసీలకు రావాల్సిన ప్రభుత్వ సబ్సిడీ ప్రోత్సాహాలపై చైతన్యం తీసుకొస్తున్నామన్నారు. ఇప్పటివరకు బీసీలను రాజకీయ ఓటు బ్యాంకుగా మాత్రమే ప్రభుత్వాలు వాడుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలు రాజకీయ చైతన్యవంతులు కావాలన్నారు. బీసీ హాస్టల్‌లో విద్యార్థుల సమస్యలు పరిష్కరించకుంటే ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.



అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపణకు భూమిపూజ

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని ఎడవెల్లి గ్రామంలో నూతనంగా అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపణకు బుధవారం భూమి పూజ నిర్వహించారు. విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షుడు కుమ్మరి చిన్న మల్లయ్య పాల్గొని మాట్లాడుతూ... అంబేద్కర్ లాంటి మహనీయుల విగ్రహం ప్రతి గ్రామంలో ప్రతిష్టించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల,దళితసంఘాల, బీసీ సంఘాల నాయకులతో పాటు ఉపాధ్యక్షులు కుమ్మరి చిన్న సమ్మయ్య,ఐల్ల సమ్మయ్య, గౌరవ అధ్యక్షుని కుమ్మరి చిన్న లక్ష్మయ్య, చేకుర్తి శంకరయ్య, ప్రధాన కార్యదర్శి గొర్రె శివశంకర్, సంయుక్త కార్యదర్శి మోతె సాంబయ్య, ప్రచార కార్యదర్శి కుమ్మరి రాజమౌళి, కోశాధికారులు కుమ్మరి గట్టయ్య, సోన్నారు శ్యామ్, కార్యదర్శి కుమ్మరి మల్లేష్‌తోపాటు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



‘24 గంటల్లో బంకులు తెరవకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం’

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా కేంద్రంలో మూడు నెలలుగా పెట్రోల్, జిల్ బంకులు మూతపడ్డాయని, సంబంధిత అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదని, 24గంటల్లో బంకులు తెరిపించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఎంఎస్‌పీ నియోజకవర్గ కోఆర్డినేటర్ జన్ను రవి హెచ్చరించారు. బుధవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) వైవీ గణేష్‌ను కలిసి వినతి పత్రం అందించారు. మాదిగ దండోరా జాతీయ సీనియర్ నాయకులు నెమలి నర్సయ్యమాదిగతో కలసి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోనే అతిపెద్ద పర్యాటక కేంద్రమైన ములుగు జిల్లా కేంద్రంలో రెండు బంకులు మూతపడడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మార్పీఎస్, మహాజన సోషలిస్టు పార్టీ ములుగు టౌన్ అధ్యక్షులు మరాఠీ రవీందర్, కొంకరెక్కల స్వామిమాదిగ, పోకల సుదర్శన్, మాల మహానాడు రాష్ట్ర నాయకులు బిట్ల కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

రైతు నిరసన దీక్షను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోకాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు ఆధ్వర్యంలో చేపట్టే రైతుల నిరసన దీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితెల రాజయ్య బుధవారం ప్రకటనలో కోరారు. మండలంలోని మానేరు పరివాహక ప్రాంతాల్లో మానేరు బ్యాక్‌వాటర్ ద్వారా ముంపునకు గురవుతూ ఏటా పంటలు నష్టపోతున్న తాడిచెర్ల, మల్లారం, దబ్బగట్టు, కొండంపేట, వల్లేంకుంట, కుంభంపల్లి తదితర ముంపు ప్రాంతాల రైతులు, ప్రజలు, భూ నిర్వాసితులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్, మహిళ నాయకురాళ్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

మరో నిజాం రాజులా వ్యవహరిస్తున్న కేసీఆర్

• బీజేపీ జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి

నవతెలంగాణ- ములుగు

నిజాం రాజులా సీఎం కేసీఆర్ వ్యవహరిస్తున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి ఆరోపించారు. పార్టీ ములుగు జిల్లా కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఇమ్మడి రాకేష్ యాదవ్ అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశానికి భాస్కర్ రెడ్డి హాజరై మాట్లాడారు. హిందువులని తెలంగాణను రాచి రంపాన పెట్టినటువంటి నిజాం పాలకులకు అధికార లాంచనాలతో అంత్యక్రియలు చేయడం తెలంగాణ ఆత్మ గౌరవాన్ని కించపరిచినట్టేనని అన్నారు. సీఎం కేసీఆర్ నియంతత్వ పాలనకు చరమగీతం పాడాలన్నారు. లిక్కర్ స్కామ్‌తో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆప్ పార్టీతో చేతులు కలిపి జాతీయ పార్టీ పేరుతో అవినీతిని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. మద్యం డబ్బు ఆశచూపి ఖమ్మం బహిరంగ సభ విజయవంతం చేయాలని బిఆర్ఎస్ ప్రయత్నాలు చేస్తుందన్నారు. సభకు రాకుంటే ప్రభుత్వ పథకాలు నిలిపేస్తామంటూ ప్రజాప్రతినిధులను బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం కోసం కృషి చేయాలన్నారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్, గాజుల కష్ణ, పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ తక్కెళ్ళపల్లి దేవేందర్ రావు, అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం, గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కష్ణయ్య, గిరిజన మోర్చా పాలసీ అండ్ రీసెర్చ్ కన్వీనర్ భూక్య రాజు నాయక్, జిల్లా కార్యదర్శి శీలమంతుల రవీంద్ర చారి,కార్యాలయ కార్యదర్శి చల్లూరి మహేందర్, అధికార ప్రతినిధి దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలో బుధవారం టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు శివప్రసాద్ ఆధ్వర్యంలో సీనియర్ ఎన్టీఆర్ 27వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యానాల అనంతరెడ్డి హాజరై ఎన్టీరామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన హయాంలో బడుగు బలహీన వర్గాల అభివద్ధికి కషి చేశారని అన్నారు. రామారావు చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలనే ఇప్పటికీ ప్రభుత్వాలు మారు పేర్లతో చేపడుతున్నా యన్నారు. మాజీ జెడ్పీటీసీ సురవర వెంకటరామయ్య రవీంద్రచారి, పార్టీ పాలకవర్గ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.



గణపురం : మండల కేంద్రంలో ఎన్టీఆర్ 27వ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల అధ్య క్షుడు రాజ్ పురోహిత్ గణేష్, మహాముత్తారం మం డల అధ్యక్షుడు అందే భాస్కరాచారి హాజరై మాట్లా డుతూ ఎన్టీఆర్ గొప్ప నటుడు,ప్రజానాయకుడు అని, అనతికాలంలోనే పార్టీ పెట్టి తొమ్మిది నెలల్లోనే అధి,కారం చేపట్టిన గొప్ప నాయకుడు అన్నారు. బీసీసెల్ రాష్ట్ర కార్యదర్శి కందుకూరి నరేష్, వరంగల్ పార్లమెంట్ కార్యదర్శి మొక్కిరాల జనార్ధన్‌రావు, తెలుగు యువత సీనియర్ నాయకుడు బంటుపెల్లి పాల్గుణ, మహదేవపూర్ మండల అద్యక్షులు వీరమల్ల రాజబాబు పాల్గొన్నారు.





అన్నను హతమార్చిన తమ్ముడు

నవతెలంగాణ-వాజేడు

క్షణికావేశం లో అన్నను తమ్ముడు హతమార్చిన ఘటన వాజేడు మండలంలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వాజేడు మండలం కొప్పుసూరు గ్రామానికి చెందిన రోడ్డ చంద్రశేఖర్ మద్యం సేవించి అతని తమ్ముడు రోడ్డ నర్సింగరావును అకారణంగా దుర్భాషలాడాడు. క్షణికావేశంలో చంద్రశేఖర్‌ను అతని తమ్ముడు తలపై కర్రతో బలంగా కొట్టడంతో అక్కడికక్కడే మతిచెందాడు. ఘటనా స్థలికి వెంకటాపురం సిఐ కాగితోజు శివ ప్రసాద్ చేరుకుని వివరాలు సేకరించారు. మతదేహాన్నీ ఏటూరునాగారం ఆస్పత్రికి తరలించారు. మతుడి భార్య పద్మ ఫిర్యాదు మేరకు నర్సింగరావును అదుపులోకి తీసుకుని కేసుదర్యాప్తు చేస్తున్నట్లు వాజేడు ఎస్సై కొప్పుల తిరుపతిరావు తెలిపారు.

22, 23,24 తేదీల్లో డివిజన్‌స్థాయి షటిల్ పోటీలు : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ -కాటారం

డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈనెల 22,23,24 తేదీలలో కాటారం సబ్ డివిజన్ స్థాయి షటిల్ టోర్నమెంట్ ప్రారంభించనున్నట్టు డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ బుధవారం విలేకరలకు తెలిపారు. కాటారం, మహా ముత్తారం, మహాదేవపూర్, మల్హర్, పలిమేల మండలాల్లను కలుపుకొని కాటారం సబ్ డివిజన్ స్థాయి షటిల్ పోటీలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆత్కూరి శ్రీకాంత్ 8309018210, కడారి శేఖర్ 9505444820లో సంప్రదించొచ్చన్నారు. ఈనెల 21వ తేదీ లోపు నమోదు చేసుకోవాలని, ఎంట్రీ ఫీజు రూ.200 ఉంటుందన్నారు.

నేటి నుంచి కంటివెలుగు

నవతెలంగాణ-మహదేవపూర్

రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా నేడు మహదేవపూర్ మండలంలోని మ హదేవపూర్, అంబటిపల్లి, కాళేశ్వరం గ్రామపం చాయతీల పరిధిలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభమవుతుందని, 18 ఏండ్లు ఆపైబడిన వారికి కంటి పరీక్షలు చేసి కళ్లద్దాలు అందజే స్తారని ఎంపీడీవో ఎం శంకర్‌నాయక్ ప్రకటన లో పేర్కొన్నారు. డబ్ల్యూహెచ్‌ఓ అంచనా ప్రకా రం ప్రపంచవ్యాప్తంగా సుమారు 285 మిలి యన్లమందికి పైగా అంధులు ఉన్నారన్నారు. ప్రజలు ఎక్కువగా పనలు నిమిత్తం మొబైల్, ల్యా ప్‌టాప్‌లను వినియోగిస్తున్నారన్నారు. ఈక్రమం లో కంటి సంరక్షణ అవసరం అన్నారు. కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్యాంపు ప్రదేశంలో తాగునీరు, మూత్రశాలలు తదితర సౌకర్యాలు కల్పిస్తామన్నారు. పరీక్షా కేం ద్రంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కంటి పరీక్షలు చేస్తారన్నారు.

బీజేవైఎం మండల అధ్యక్షుడిగా శ్రీధర్

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

బీజేవైఎం మండల అధ్యక్షుడిగా ఇస్సిపేట గ్రామానికి చెందిన బత్తిని శ్రీధర్‌గౌడ్‌ను నియమించినట్లు మండల అధ్యక్షుడు చెవ్వ శేషగిరి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా యువత పోరాడాలన్నారు. పార్టీ అభివద్ధికి కషి చేసినందుకు శ్రీధర్‌గౌడ్‌ను గుర్తించి బాధ్యతను అప్పగించినట్లు తెలిపారు. ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తి రెడ్డి సత్యపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కన్నం యుగేందర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు శశికుమార్, బిజెపి రాష్ట్ర కమిటీ సభ్యులు చదువు రామచంద్ర రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి రవీందర్ రెడ్డికి కతజ్ఞతలు తెలిపారు.

నేడు మేడిగడ్డ బాధిత రైతుల నిరసన

నవతెలంగాణ మహదేవపూర్

నేడు జిల్లా కేంద్రంలో మేడిగడ్డ-కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ వల్ల నష్టపోతున్న రైతుల నిరసన దీక్ష కార్యక్రం ఉంటుందని, లిముఖ్యఅతిథిగా ఏఐసీసీ కార్యదర్శి, మాజీ మంత్రి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు హాజరుకానున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండీ అక్బర్ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, జిల్లా ఉపాధ్యక్షులు దుర్గయ్య, కార్యదర్శి సుధాకర్, పార్టీ నాయకులు, రైతు సంఘ నాయకులు వామన్‌రావు ప్రకటనలో పేర్కొన్నారు. మేడిగడ్డ-కాళేశ్వరం ముంపు ప్రాంత రైతులు, ఐదు మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



నూతన క్యాలెండర్-2023 ఆవిష్కరణ

నవతెలంగాణ-మహదేవపూర్

తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్-82 ఎన్‌పీడీసీఎల్ కంపెనీ కార్యనిర్వహణా అధ్యక్షులు నాగుల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా ఎస్ఈ (ఆపరేషన్) మల్సూర్ నాయక్, డివిజనల్ ఇంజినీర్(ఆపరేషన్) డి.నాగరాజు, జూనియర్ అసిస్టెంట్ ఆఫీసర్(ఏడీఎం), కాటారం ఏడీఈ(ఆపరేషన్)ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం నూతన సంవత్సర,సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం 2023 నూతన సంవత్సర యూనియన్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అలాగే ఉద్యోగులకు సంబంధించి పలు సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జయశంకర్(భూపాల్ పల్లి) జిల్లా ఆర్టిజన్ విద్యుత్ ఉద్యోగులు చందా సతీష్‌కుమార్, పొన్నం విద్యాసాగర్, ధనుష్, రాజేందర్, అనిల్, విద్యుత్ కార్మికులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వీహెచ్‌పీఎస్ సన్మానం

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఇటీవల భారీగా జిల్లా వ్యాప్తంగా తహసీల్దార్లు బదిలీలు అయిన విష యం తెలిసిందే. మండల తహసీల్దార్‌గా శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టారు. బుధవారం వికలాంగుల హక్కుల పోరాట సమితి (వీహెచ్‌పీఎస్) అధ్యక్షు డు కనవేన లక్ష్మన్ యాదవ్ ఆధ్వర్యంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మాచర్ల వంశీకష్ణ, మండల ఉపాధ్యక్షుడు రాగం విజయ్ కుమార్, మల్లారం గ్రామశాఖ అధ్యక్షుడు కుసుమ రవి పాల్గొన్నారు.



కొయ్యూర్ ఎస్ఐకి సన్మానం

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఇటీవల కొయ్యూర్ ఎస్ఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ నరేష్‌ను బుధవారం తాడిచెర్ల ప సర్పంచ్ ఇందారపు చెంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కేశారపు చెంద్రయ్య, కొయ్యూర్ పోలీస్ స్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు.



శ్రీరామకృష్ణ సేవా ట్రస్టు చేయూత

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని రమణక్కపేట, లక్ష్మీనర్సాపురం గ్రామాలకు చెందిన రాచకొండ సమ్మయ్య, మడకం నాగమ్మ, మడకం కృష్ణ మృతి చెందగా బాధిత కుటుంబాలను బుధవారం బాదిత కుటుంబాలను శ్రీరామకష్ణ సేవా ట్రస్టు వ్యవస్థాపక అద్యక్షుడు బాడిశ నాగ రమేష్ బంద సభ్యులు పరామర్శించారు. బియ్యం, నిత్యావసరాలతోపాటు ఆర్థిక సహాయం అందజేశారు. ట్రస్ట్ సభ్యులు మునిగల మహేష్, కనుకుం ట్ల నాగరాజు, మంచాల నాగేంద్రకు మార్, చిట్యాల రాజశేఖర్, నరహరి, బాడిశ ఆదినారాయణ, చిక్కుల శ్రీకాంత్, మంచర్ల కిశోర్, నిడదవోలు సాయి, చింతలపల్లి నరేష్, గుండా రఘు రమేష్, మండల సంతోష్, కష్ణ, బాడిశ నవీన్, కొమరం నితిన్, మూర్తుల సంజీవరెడ్డి, కుర్సం శ్రీను, తదితరులు పాల్గొన్నారు

సీఎం సహాయని నిధి నిరుపేదలకు వరం

నవతెలంగాణ -కాటారం

ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి సీఎం సహాయని నిదురిపేదలకు ఎంతో ఉపయోగ పడుతుందని బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ వెంకటేశ్వరరావు అన్నారు. కాటారం మండలంలోని ధన్వాడ గ్రామానికి చెందిన ఎం లక్ష్మికి మంజూరైన రూ.85వేల విలువైన సీఎం సహాయనిధి చెక్కును బుధవారం ధన్వాడ గ్రామానికి వెళ్లి లబ్ధిదారురాలికి అందజేశారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక





అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

ఏబీఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్



నవతెలంగాణ-శాయంపేట

ఖమ్మంలో జరిగే బీఆర్‌ఎస్‌బహిరంగ సభను అడ్డుకుంటారనే భయంతో విద్యార్థి సంఘాల నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం అమానుష చర్య అని ఏబిఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ అభివర్ణించారు. విద్యార్థి సంఘ నాయకులు నరేష్‌ను పోలీసులు ముందస్తుగా బుధవారం తెల్లజామున అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ఖమ్మంలో జరిగే బీఆర్‌ఎస్ సభను ఎక్కడ అడ్డుకుంటారో అనే భయంతో ముందస్తుగా పోలీస్‌లతో అక్రమంగా విద్యార్థి నాయకులను అరెస్టులు చేయించడం చాలా బాధాకరమన్నారు. విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తున్నామని, మా స్వలాభం కోసం కాదన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎక్కడ బీఆర్‌ఎస్ సభలు పెట్టినా ముందస్తుగా ప్రభుత్వం పోలీస్‌లతో విద్యార్థి సంఘాల నాయకులను అక్రమంగా అరెస్ట్ లు చేయించడం మానుకోనీ, తెలంగాణా ఉద్యమంలో పాల్గొని తెలంగాణా రాష్ట్రం వచ్చేవరకు పోరాటం చేసిన విద్యార్థి నాయకులకు ప్రభుత్వం అండగా ఉండి, విద్యార్థి నాయకులకు నామినేట్ పదవులు ఇవ్వాలన్నారు. తెలంగాణ ఏర్పాటయ్యాక సీఎం కేసీఆర్ విద్యార్థులకు తీరని అన్యాయం చేసారని ఆవేదనవ్యక్తంచేశారు. కెసిఆర్ ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు పరిష్కరించి, విద్యార్థి సంఘాలనాయకులకు న్యాయం చేస్తే ప్రభుత్వానికి మద్దతుగా ఉంటామని అన్నారు.

కొత్తకొండ జాతరలో జోరుగా మద్యం అమ్మకాలు

నవతెలంగాణ-భీమదేవరపల్లి

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ జాతరలో ఆలయం పక్కనే ఉన్న వైన్స్‌షాప్ ద్వారా జోరుగా మద్యం అమ్మకాలు సాగాయి సందర్శకులు క్యూలో నిలబడి మద్యం కొనుగోలు చేశారు. కొనుగోలు రద్దీ పెరగడంతో వైన్‌షాప్ నిర్వాహకులు సమీపంలోని హెూటళ్లకు బెల్ట్ షాపులకు ఎక్కువ మొత్తంలో మద్యం అందించారు. ఇదేఅదనుగా భావించిన బెల్ట్ షాపులు,హోటళ్లు అధిక ధరలకు మద్యం అమ్మకాలు సాగించారు.జాతరలో మద్యం సేవించిన యువకులు కలియతిరుగుతూ సందర్శకులకు ఇబ్బందులకు గురిచేశారు. వైన్‌షాపు ఆలయం దగ్గరలో ఉండడంతో భక్తులకు ఇబ్బందులు తప్పడం లేదు. బెల్ట్ షాపుల ద్వారా అధిక రేట్లకు మద్యం అమ్మకాలు సాగిస్తున్నా ఎక్సైజ్ అధికారులు జాతరలో ప్రేక్షక పాత్ర వహించారు. ఆలయ పరిధిలో ఉన్న వైన్ షాపును దూరంగా మార్చాలని పలువురు కోరుతున్నారు.

పార్లమెంటులో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

జిల్లా ఇంచార్జీ మంద రాజు మాదిగ



నవతెలంగాణ-కమలాపూర్

పార్లమెంటులోఎస్సీవర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ఇన్చార్జ్ మంద రాజు మాదిగ అన్నారు. బుధవారం మండలంలోని అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు సోషలిస్ట్ పార్టీ, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలోని శనిగరపు రవీందర్ మాదిగ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బిజెపి అధికారంలో వస్తే 100 రోజులలో ఏబీసీడి వర్గీకరణ చేస్తానని హామీఇచ్చి 8 ఏళ్లు గడిచిన పార్లమెంట్లో బిల్లు ప్రవేశపెట్టలేదని మండిపడ్డారు. కేంద్రప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని నిలబెట్టుకోకపోతే ప్రతి గ్రామంలో, మండలం, నియోజకవర్గ, ప్రతి జిల్లా కేంద్రంలో బిజెపి నాయకులను నిలదీస్తామన్నారు. తెలంగాణరాష్ట్రంలో అనాథ పిల్లలను గుర్తించాలని, పిలుపునిచ్చారు. మహాజన సోషలిస్ట్ పార్టీ, ఎమ్మెస్పి ఆధ్వర్యంలో ఈ నెల 20 నుండి 25 వరకు ప్రతిఎమ్మెల్యేకు ఎంపీలకు ఎమ్మెల్సీలకు వినతి పత్రాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలోని మహాజన సోషలిస్ట్ పార్టీ సీనియర్ నాయకులు చిలువేరు సంపత్ మాదిగ, నదునూరి ప్రసాద్ మాదిగ, నదునూరి కిరణ్ మాదిగ, శనిగరం సుధాకర్ మాదిగ, వేల్పుగొండ భద్రయ్య మాదిగ, పుల్ల రమేష్ మాదిగ, అంకిళ్ల రాయమల్లు మాదిగ, మాట్ల ప్రసాద్ మాదిగ, నల్లగొండ శంకర్ మాదిగ, శనిగరం ఆనంద్ మాదిగ, పుల్ల రమేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

రెజ్లింగ్ క్రీడాకారుడికి ఎమ్మెల్యే చల్లా సన్మానం



నవతెలంగాణ-దామెర

దామెర మండలం తక్కలపాడు గ్రామానికి చెందిన చెల్పూరి ప్రీతం డిగ్రీ రెండవ సంవత్సరము న్యూ సైన్స్ డిగ్రీ కళాశాలలో చదువుతున్నాడు. ఇటీవల కాకతీయ యూనివర్సిటీ తరఫున మహారాష్ట్రలో ఈనెల 25నుండి28 వరకు జరిగే ఆల్ఇండియా రెజ్లింగ్ క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు చోటు సాధించినందుకు పరకాల శాసనసభ్యులు చల్ల ధర్మారెడ్డి హనుమకొండలోని నివాసంలో ప్రీతంని శాలువాతో సన్మానించి అభి నందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దాడి రమేష్, రంజిత్, చిరంజీవి, మండల అధ్యక్షుడు గందు రామకష్ణ, కష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

'భీమ్ భూమికి జై' సినిమా పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-హన్మకొండ

భీమ్ భూమికి జై సినిమా పోస్టర్ ను బుధవారం హనుమకొండ నక్కలగుట్టలోని హరితహోటల్లో ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జ్ఞానం ద్వారనె ఈ సమాజం మార్పు చెందుతుందని జ్ఞానం చదువుతోనె సాధ్యమని అందరికి చదువు అందాలని అందుకోసం అంబేద్కర్ త్యాగంతో కూడిన కృషి ఫలితంగానే ఈమాత్రం మనం ఇక్కడ ఉన్నామన్నారు. ఇప్పుడు మనం అందరం అనుభవిస్తున్న సామాజిక ప్రయోజనాలే అంతిమ ఫలాలు కాదని అసమానతలు అణిచివేతలు, వివక్షతలు రూపాంతరం చెందాయే తప్ప పోలేదన్నారు. ఇటువంటి సామాజిక చైతన్య అంశాలను తెరెకెక్కిస్తున్న సినిమా భీం భూమికి జై అని ఈ ట్రైలర్ చూసాక ఇదితప్పక పెద్ద సక్సెస్ అవుతుందన్నారు. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సినిమా దర్శకులు కంజర్ల సందీప్, హీరో అభిలాష్,అసిస్టెంట్ డైరెక్టర్స్ సిలువేరు సుధాకర్, గుండా రాకేష్, చిత్ర యూనిట్ సభ్యులు ఎస్ఎస్.రాజు, విశ్వంజీ, మాదాసి పవన్, కొక్కొండ విష్ణు, జన్ను సంజీవ, ఇల్లందుల రాజేష్ ఖన్నా పాల్గొన్నారు.

గండ్ర దంపతుల హయాంలోనే అభివృద్ధి

నవతెలంగాణ-శాయంపేట

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి హయాంలోనే మండలంలో అభివద్ధి పనులు జరిగాయని స్థానిక సర్పంచి చిట్టిరెడ్డి రాజిరెడ్డి అన్నారు. మండలంలోని పత్తిపాక గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా మంజూరైన నిధులతో నూతన భవన నిర్మాణ పనులను బుధవారం సర్పంచ్ రాజిరెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే, జడ్పీ చైర్ పర్సన్ సహకారంతో గ్రామంలో సిసి రోడ్లు, సైడ్ కాలువల నిర్మాణం, స్మశాన వాటిక, డంపింగ్ యార్డ్, పల్లె ప్రకతి వనం, అనేక అభివద్ధి పనులు చేసినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే సహకారంతో మరింత అభివద్ధి పనులు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్, ఉపాధ్యాయ బందం, వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.



కంటి వెలుగును విజయవంతం చేయాలి

- అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి
- నేటి నుండి రెండవ విడత 'కంటివెలుగు' ప్రారంభం
- జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



నవతెలంగాణ-ఆత్మకూర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండవ విడత 'కంటివెలుగు' కార్యక్రమం నేడు ప్రారంభం కానున్న సందర్భంగా అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతంచేయాలని జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు అన్నారు. ఆత్మకూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమం నేడు ప్రారంభం కానుండగా శిబిరం ఏర్పాట్లను బుధవారం పరిశీలించిన కలెక్టర్ సంతృప్తి వ్యక్తపరిచి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమం ప్రతిరోజు ఉదయం 9 గంటల ప్రారంభమై సాయంత్రం 4 గంటల వరకు వైద్యాధికారులు, సిబ్బంది ప్రజలకు నేత్ర వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. కంటివెలుగు పరీక్షల సమాచారం కోసం పూర్తి షెడ్యూల్లు వివరాలతో గ్రామాలలో ప్రతి ఇంటికి కంటివెలుగు ఆహ్వాన పత్రికలు పంచుతున్నారని 18 ఏళ్లు నిండిన ప్రతీఒక్కరు కంటి పరీక్షలు చేయించుకునే విధంగా వారిని శిబిరాలకు రప్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి సాంబశివరావు,లలితాదేవి, మండల స్పెషల్ ఆఫీసర్ రాంరెడ్డి, ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డి,ఎంపీఓ చేతన్ రెడ్డి,మండల వైద్యాధికారి స్పందన,కార్యదర్శి యాదగిరి, ఉపసర్పంచ్ వంగాల స్వాతి, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికులకు ఉపాధి కల్పించాలి

కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమణ



నవతెలంగాణ-హనుమకొండ

తెలంగాణ రాష్ట్రంలోని గీత కార్మికులందరికీ ఉపాధి కల్పించాలని తెలంగాణ రాష్ట్ర కల్లుగీత సంఘం అధ్యక్షులు మేకపోతుల రమణ డిమాండ్ చేశారు . తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్ ను బుధవారం హనుమకొండలో ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు గౌని సాంబయ్య ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేకపోతుల పాల్గొనిఆవిష్కరించారు. ఈ సందర్భంగారమణ మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని గీత కార్మికులందరికీ ఉపాధి కలిగే చర్యలు చేపట్టాలని, వృత్తిలో ప్రమాదాలు జరగకుండా, మరణాలు సంభ వించకుండా చూడాలని కోరారు. అందుకు ఆధునిక పరికరాలు ఇవ్వాలని, మారుతున్న పరిస్థితుల కనుగుణంగా వృత్తిలో మార్పులు తీసుకురావాలన్నారు. 2021-22 బడ్జెట్లో కేటాయించిన డబ్బులు టాడి కార్పొరేషన్ కు ఇవ్వాలని, సేఫ్టీ మోకు, ద్విచక్ర వాహనాలు తదితర సంక్షేమ పథకాలు అమలు చేయాలని అన్నారు. నీరాకు కల్లుకు తేడా తెలియని బ్రాహ్మణ సంఘాలు వేదామృతం పేరుపై అనవసర రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు. విదేశీ, బహుళ జాతి, కార్పొరేట్ సంస్థలు ఉత్పత్తి చేస్తున్న లిక్కర్, శీతల పానీయాలు థమ్సప్, కొక్కొకొలా లాంటి ఆరోగ్యానికి హాని కలిగించే వాటిని తాగమంటున్నారు. వాటికి ఎలాంటి పేర్లు పెట్టినా అభ్యంతరం తెలపని వీరు ప్రకృతి పానీయం, ఎన్నో పోషక విలువలు కలిగి ఆరోగ్యానికి మంచిదైన స్వదేశీ నీరాకు వేదామృతం అని పేరు పెడితే ఆ పేరు వద్దని రాద్ధాంతం చేస్తున్నారు. మా గీత కార్మికుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించిన వీరిని అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. మళ్లీ ఇలాంటి వ్యవహారాలు చేస్తే మా గౌడ, గీత కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.జిల్లాలో గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, 560 జిఓ ప్రకారం తాటి, ఈత, కర్జూర చెట్లు పెంపకానికి ప్రభుత్వ భూమి ఇవ్వాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న ట్రస్ట్‌చైర్మన్ తాళ్లపల్లి రామస్వామి, వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి నర్సయ్య గౌడ్, కలుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మెరుగు వీరస్వామి, సీనియర్ నాయకులు కల్లెపు వెంకటయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు వొల్లాల గంగాధర్, సహాయ కార్యదర్శి, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి బుర్ర శ్రీనివాస్, గౌరవ సలహాదారుడు బుర్ర రాజన్ బాబు, జిల్లా, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు : మిషన్ భగీరథ సీఈ శ్రీనివాసరావు

జోగంపల్లి ఫిల్టర్ బెడ్ పరిశీలన



నవతెలంగాణ-శాయంపేట

రాబోయే వేసవికాలంలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బంది తలెత్తకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని, ప్రతి ఇంటికి సిద్ధమైన తాగునీరు అందిస్తామని మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని జోగంపల్లి గ్రామ శివారులోని మిషన్ భగీరథ ఫిల్టర్ బెడ్ ను బుధవారం మిషన్ భగీరథ స్టేట్ అబ్జర్వర్, సీఈ శ్రీనివాసరావు, పది మందితో కూడిన టీం సభ్యులతో సందర్శించి పరిశీలించారు. చలివాగు ప్రాజెక్టు నుండి వచ్చే ఇన్ఫో, అవుట్‌ఫ్లో నీటిని పరిశీలించారు. వాటర్ టెస్టింగ్ ల్యాబ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలోని మిషన్ భగీరథ ఫిల్టర్ బెడ్లను సందర్శించి పరిశీలిస్తున్నట్లు తెలిపారు. దానిలో భాగంగా జోగంపల్లి రాపిడ్‌సాండ్ ఫిల్టర్ బెడ్ ను పరిశీలించినట్లు తెలిపారు. సమస్య ఏదైనా తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. శాయంపేటలో రోడ్డు విస్తరణ పనులలో మిషన్ భగీరథ పైపులైను కొన్ని ప్రాంతాల్లో పగిలిపోయిందని, కొత్త పైపులైను వేయకపోవడంతో నీరు రావడంలేదని ఆయన దృష్టికి తీసుకురాగా, ఈనెలాఖరులోపు కొత్త పైప్‌లైన్ వేసి తాగునీరు అందిస్తామన్నారు. ఆయన వెంట ఎస్ఈ మల్లేశం, ఈఈ మాణిక్యరావు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్లస్థలాలు దక్కే వరకు పోరాటం సాగిస్తాం



నవతెలంగాణ-దామెర

పేదలకు ఇళ్ల స్థలాలు దక్కేవరకు పోరాటం కొనసాగిస్తామని జిల్లా సమితి సభ్యులు కొట్టేపాక రవి కండే నరసయ్య అన్నారు. దామెర మండలం ఒగ్లాపూర్‌లోని 128 సర్వే నంబర్ గల 32 ఎకరాల ప్రభుత్వ భూమిలో సిపిఐ ఆధ్వర్యంలో వందలాది గుడిసెలువెలిశాయి. విషయం తెలుసుకున్న పోలీసులు, రెవెన్యూ అధికారులు వారిని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా కొట్టేపాక రవి మాట్లాడుతూ పేదలకు ఇళ్ల స్థలాలు కావాలని, డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కట్టించి ఇవ్వాలని గత 8 ఏళ్లుగా ప్రభుత్వానికి, అధికారులకు మొరపెట్టుకున్నా స్పందించడం లేదన్నారు. అదిగోఇండ్లు ఇదిగో స్థలాలు అంటున్నారే తప్ప ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు. ప్రభుత్వమే ఇల్లు కట్టించి పేదలను ఆదుకుం టామని రాష్ట్ర ప్రభుత్వం పదేపదే చెబుతున్నప్పటికీ గత ఎనిమిది సంవత్సరాల నుంచి ఎదురుచూసి గత్యంతరం లేక సిపిఐ ఆధ్వర్యంలో భూ పోరాటాలు నిర్వహిస్తున్నామని వారు అన్నారు. వీటికి ప్రజల నుంచి మంచి స్పందన ఉందని తెలిపారు.

ప్రభుత్వ భూములను బడాబాబులు ఆక్రమించుకున్న వారిపైన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చాలా విడ్డూరంగా ఉందని అన్నారు పేదలు నిలువ నీడ కోసం ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే వీరిపై చర్య తీసుకుంటామని బెదిరించడం విడ్డూరంగా ఉందని తెలిపారు. బెదిరింపులకు సిపిఐ పార్టీ భయపడదని అన్నారు పేదల పక్షాన భూ పోరాటాన్ని ఉధతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో నరసయ్య, గుడి కందుల శివ కుమార్, సాంబయ్య, సతీష్, సరోజన, మంగ విజయలక్ష్మి, పోచయ్య కర్ణాకర్, లక్ష్మీ భారతి తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభానికి సిద్ధం

మండల వైద్యాధికారి భూపేష్

నవతెలంగాణ-ఖానాపురం



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమం రేపటి నుండి ప్రారంభం కానుండడంతో మండల పరిధిలో ధర్మారావు పేట, ఖానాపురం కంటి వెలుగు శిబిరాలను ఏర్పాటు చేసి, అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి శిబిరాలను ప్రారంభానికి సిద్ధం చేశామని మండల వైద్యాధికారి భూపేష్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఖానాపురం మండల పరిధిలో తొలి విడతలో భాగంగా రెండు గ్రామ పంచాయతీలు ఎన్నుకోబడ్డాయని ఖానాపురం, ధర్మరావుపేటలో శిబిరాలు ఏర్పాటు చేశామని, శిబిరాలలో మౌళికసదుపాయాలతో కూడిన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసి రేపటి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించడానికి సిద్ధం చేశామని తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమానికి గ్రామపంచాయతీల సర్పంచ్, పంచాయతీ కార్యదర్శిలు, పంచాయతీ సిబ్బందిలు సహకరిస్తున్నారని తెలిపారు. 18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరు కంటి వెలుగు కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అంధత్వ రహిత సమాజాన్ని ఏర్పాటుకు అనుగుణంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిందని అన్నారు. మానవాళి శరీరంలో అతిముఖ్యమైనవి కండ్లుగా భావిస్తారు కాబట్టి మానవుని కండ్లు సరిగా ఉంటేనే వెలుతురు చూడగలమని, కంటి వెలుగు ప్రతి ఇంటి వెలుగు కావాలని ఆయన అన్నారు. వైద్య శిబిరాలలో ప్రజలు ఇబ్బందులు పడకుండా పక్కా ప్రణాళికతో ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా జాగ్రత్త వహించి ప్రజలకు కంటి వెలుగు శిబిరాల ద్వారా సేవ అందిస్తామని అన్నారు.

మోడల్ స్కూల్ ఇంచార్జి ప్రిన్సిపాల్‌గా గణేష్ కుమార్

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ఇంచార్జీ ప్రిన్సిపాల్ గా పి వి వి గణేష్ కుమార్ బుధవారం మండల నోడల్ అధికారి లింగారెడ్డి ఆధ్వర్యం లో భాధ్యతలు స్వీకరించారు.ప్రస్తుతం ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీదేవి ఐదు నెలల విదేశాలకు వెళ్లిన క్రమంలో భాధ్యతలను అప్పగించినట్లు లింగారెడ్డి తెలిపారు.

కంటి వెలుగు శిబిరాల వద్ద పటిష్ట ఏర్పాట్లు

క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్



నవతెలంగాణ-వరంగల్

కంటి వెలుగు శిబిరాల వద్ద పటిష్ట ఏర్పాట్లు చేయాలని బల్దియా కమిషనర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం బల్దియా పరిధిలోని బాలసముద్రం, శాయంపేట, ఉర్సు ప్రాంతాల్లో కంటివెలుగు శిబిరాలను కమిషనర్ ఆకస్మికంగా పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు. బల్దియా పరిధిలో నేటి నుండి జరిగే కంటి వెలుగు క్యాంపుల వద్ద బుధవారం సాయంత్రం కల్లా అన్ని కేంద్రాల్లో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు కావాలన్నారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 100రోజులపాటు జరిగే ఈ శిబిరాల్లో వైద్య ఆరోగ్య, మున్సిపల్ నోడల్ అధికారులు సమన్వయంతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పించి కంటి పరీక్షలు జరిగేలా చూడాలన్నారు. కమిషనర్ వెంట సీఎంహెచ్ఓ డాక్టర్ జ్ఞానేశ్వర్, ఉపకమిషనర్ జోన, వైద్యాధికారులు, డిఈ రవికుమార్ తదితరులు ఉన్నారు.

మొదటి విడతలో అర్హులకు అందని కంటిఅద్దాలు

నవతెలంగాణ-ఆత్మకూర్

టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మక కార్యక్రమం అని చెప్పుకుంటున్న మొదటి విడత కంటి వెలుగు కార్యక్రమంలో ఎంతోమందికి పరీక్షలు చేసి అర్హులైన వారికి కళ్ళ అద్దాలు ఇవ్వలేదని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు ఆరోపించారు. బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలో వాసు మాట్లాడుతూ మళ్లీ రెండోవిడతగా హంగు ఆర్భాటాలతో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంలో ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికి కళ్ళ జోడులు అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ రేవూరి జయపాల్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తనుగుల సందీప్, ప్రధాన కార్యదర్శి అలువాల రవి, రమేష్ నాయకులు పాల్గొన్నారు.

మిల్లెట్స్‌తో రైతులకు ప్రయోజనాలు

జిల్లా వ్యవసాయ అధికారి డి.ఉషాదయాళ్



నవతెలంగాణ-పర్వతగిరి

మిల్లెట్స్‌తో రైతులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని జిల్లా వ్యవసాయ అధికారి డి.ఉషాదయాళ్ అన్నారు. మండలంలోని కొంకపాకలో బుధవారం అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం రైతువేదికలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి డి ఉషాదయాళ్ పాల్గొని మాట్లాడారు. రైతులకు మిల్లెట్స్ ద్వారా చాలా ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. ఈ పంటతో ఖర్చు తక్కువ, ఆరోగ్య ప్రయోజనాలు ఎక్కువ అని సూచించారు. కెవికె మామునూరు శాస్త్రవేత్త సౌమ్య మాట్లాడుతూ చిరుధాన్యాల యాజమాన్య పద్ధతులను గూర్చి వివరించారు. జనవరి, ఫిబ్రవరి నెలలో చిరుధాన్యాలైనటువంటి జొన్నసజ్జ,రాగులు,కొర్రలు వంటి పంటలు విత్తుకోవడానికి అనుకూలమన్నారు. ముఖ్యంగా కార్బండిజమ్ అనే మందుతో విత్తన శుద్ధి చేసుకోవాలని అన్నారు. ఈ పంటల వల్ల ఆరోగ్యాలు పాడవకుండా పర్యావరణ కాలుష్యం ఏర్పడకుండా ఉంటుందని తెలిపారు. కార్యక్రమం అనంతరం ఫుడ్ ఫెస్టివల్ రోడ్డు షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిల్లెట్ మ్యాన్ ఆఫ్ తెలంగాణ వీర్ శెట్టి, ఎన్ఎఫ్ఎస్ఎం కన్సల్టెంట్ సారంగం, మండల వ్యవసాయ అధికారి ప్రశాంత్ కుమార్,స్థానిక సర్పంచ్ వర్కాలరమేష్, ఏఈవోలు స్రవంతి, రవి, రాకేష్, రాజేష్, చందూలాల్ రైతులు, ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.


ఇంటి స్థలాలపై హక్కులు కల్పించాలని వినతి



నవతెలంగాణ-కాశిబుగ్గ

డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ సమయంలో నష్టపోయిన తమకు అధికారికంగా ఇంటి స్థలలపై హక్కులు కల్పించాలని 14వ డివిజన్ ఎస్సార్ నగర్ కు చెందిన బాధితులు వరంగల్ తహశీల్దార్‌కు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు బుధవారం వరంగల్ తహసిల్దార్ సత్యపాల్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2015లో ఎస్సార్‌నగర్‌లో ప్రభుత్వం చేపట్టిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణ సమయంలో 26 మందిమి 150 గజాల ఇంటి స్థలాన్ని కోల్పోవడం జరిగిందన్నారు. ఇందులో ఒక్కొక్కరికి ఒక్కో డబుల్ బెడ్ ఇల్లు కేటాయించి, 60 గజాల ఖాళీ స్థలాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. తమకు కేటాయించిన స్థలాలలో ఇంటి నిర్మాణం చేపడుతుండగా స్థానిక సిపిఐ, బిజెపి నాయకులు తమను అడ్డుకుంటున్నట్లు వారు తెలిపారు. కావున ఇప్పటికైనా అట్టి స్థలాలపై మాకు అధికారికంగా హక్కులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, బాధిత మహిళలు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



టీఎన్జీవోస్ రాష్ట్ర కమిటీ సభ్యులుగా చారి



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లాకు చెందిన పమ్మి నాగబ్రహ్మ చారి టీఎన్జీవోస్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికైనట్లు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మామిండ్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి రాయకంటి ప్రతాప్ ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర టీఎన్జీవోస్ యూనియన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నియామక పత్రం అందించారు. యూనియన్ రాష్ట్ర నాయకులు నాగ బ్రహ్మచారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాగ బ్రహ్మచారి మాట్లాడారు. తన నియామకానికి కృషి చేసిన మహబూబాబాద్ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జేపీస్ చైర్మన్ వడ్డే బోయిన శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ఉద్యోగ సంఘ నేతలు, సత్యనారాయణ గౌడ్, శ్రీనివాస్, జనగామ జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షులు కార్యదర్శి ఖాజా షరీఫ్, శ్రీనివాస్, నిజామాబాద్ అధ్యక్షులు కిషన్, మెదక్ అధ్యక్షులు నరేందర్ పాల్గొన్నారు.

రాజమ్మకు ఘన నివాళులు

నవతెలంగాణ-బయ్యారం



మండల పరిధిలోని ఇర్సులాపురం గ్రామం యూత్ కాంగ్రెస్ నాయకులు కేసి నిరంజన్ నాయనమ్మ కేసి రాజమ్మ ఇటీవల మృతి చెందడంతో బుధవారం ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు చీమల వెంకటేశ్వర్లు ఆమె చిత్ర పటానికి పులమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీపీ గుగులోత్ కిషన్ నాయక్, ఇల్లందు మండల అధ్యక్షుడు పులి సైదులు, మండల ప్రచార కార్యదర్శి, ఎంపీటీసీ మోహన్ జీ, టౌన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, సోసైటి డైరెక్టర్స్ సీతారాంరెడ్డి, కేతమల్లు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చాట్ల సంపత్, జిల్లా మహిళ ఉపాధ్యక్షులు కొండపల్లి లక్ష్మి, సర్పంచ్ రాము నాయక్, సింగారం, గ్రామ శాఖ అధ్యక్షులు గంగావత్ రవి నాయక్, బోమ్మకంటీ రాంబాబు, కోంద్ర వెంకన్న, వట్టం రామూర్తి, సపావట్ వీరన్న, గట్ల గణేష్, రామగిరి వెంకటేశ్వర్లు, ఆకునూరి సూర్యనారయణ, గుగులోత్ రాంకోటి, శ్రీను, లాకావత్ మహేష్, లాకావత్ బిచ్యానాయక్, కే.లక్ష్మణ్ రావు, కాయం రమేష్, గొగ్గెల పాపారావు తదితరులు పాల్గొన్నారు.

స్నేహ సంబంధాలను పెంపొందించేవి క్రీడలే



నవతెలంగాణ-కొత్తగూడ

క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు, క్రీడాకారుల మధ్య స్నేహ సంబంధాలను పెంపొందిస్తాయని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని గుంజేడు గ్రామంలో ఆదర్శ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి వరంగల్ ఖమ్మం జిల్లాల స్థాయి క్రీడా పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరై ఎంపీపీ బానోత్ విజయ రూప్ సింగ్, జడ్పీటీసీ పులుసం పుష్పలత, ఏఎస్ఐ శోభారాణిలతో కలిసి రిబ్బన్ కట్ చేసి క్రీడలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో క్రీడాకారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ధృడంగా వుండాలంటే,వారిలో మానసిక స్థైర్యం పెంపొందించాలంటే వారికి వ్యాయామం, క్రీడలు అవసరమనే విషయాన్ని తల్లిదండ్రులు గుర్తించాలన్నారు.దేశంలోని విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించే దిశగా కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహాన్ని అందిస్తుందన్నారు. క్రీడాకారులు ఓటమికి నిరుత్సాహం చెందక గెలుపు సాధించేవరకూ ప్రయత్నం చేయాలని భరోసా కల్పించారు. ఇక్కడితో కాకుండా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో క్రీడాపోటీలలో సత్తా చాటాలని ఎల్లప్పుడూ అండగా ఉంటూ తనవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బానోత్ విజయ రూప్ సింగ్, జడ్పీటీసీ పులుసం పుష్పలత, ఏఎస్సై శోభారాణి, ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు వజ్జ సురేందర్, ఎంపీటీసీ బుర్క పుష్పలత నరేందర్,బీజేపీ మండల అధ్యక్షులు వాసం మునిందర్, గుంజేడు గ్రామ పెద్దలు బూర్క శ్రీను, దుద్దిమెట్ల లింగయ్య, తోలెం వెంకన్న, యుగంధర్, శుభాష్, శ్రీనివాస్, సూర్యం, సందీప్ తో పాటు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి పున: ప్రతిష్టాపన మహోత్సవం

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ పట్టణంలో ఫిబ్రవరి 5న వేణుగోపాల స్వామి దేవాలయ సమీపంలో నిర్వహించనున్న బొడ్రాయి పున ప్రతిష్టాపన మహెూత్సవ కార్యక్రమానికి ముందస్తుగా బుధవారం మహబూబాబాద్‌లో శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మాలోతు కవిత, ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, ఎమ్మెల్సీలు తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు, పోచంపల్లి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మారినేని వెంకన్న మాట్లాడారు. ఫిబ్రవరి 5న జరగనున్న బొడ్రాయి ప్రతిష్టాపనకు ముందస్తు కార్యక్రమాలు ప్రారంభించినట్లు తెలిపారు. ఫిబ్రవరి 1న గ్రామంలో శోభయాత్ర రెండున ప్రజల సమక్షంలో జీర్ణఉద్ధరణ, నాలుగున విగ్నేశ్వర పూజ ఇతర పూజలు వ్రతాలు హెూమాలు నిర్వహించి ఐదున బొడ్రాయి ప్రతిష్టాపన చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పరకాల శ్రీనివాస్ రెడ్డి, ఆకుల హరిప్రసాద్, చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైల్వేగేట్ మూసివేతతో ప్రజల కష్టాలు

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

కేసముద్రం మండలం రంగాపురం గ్రామం రైల్వే లెవల్ క్రాసింగ్ నెం.79 వద్ద నిర్మాణం పనులు మధ్యలో నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సుమారు పది గ్రామాల ప్రజలు ఈ రైల్వే గెట్ ద్వారా రాకపోకలు నిర్వహించేవారు. ఆర్‌యుబి నిర్మాణం చేపడుతున్నామని గేట్ మూసివేశారు. అధికారుల నిర్లక్ష్యంగాఆర్‌యుబి డిజైన్ సరిగా చేయక పోవడం, స్థానికుల ఇండ్లు కూల్చి వేసే పరిస్థితి ఉండటం స్థానికులు అడ్డుకుంటున్నట్లు తెలిసింది. డిజైన్ సరిగా చేసి నిర్మాణం సరిగా చేసి ఉంటే ఎటువంటి నష్టం లేకుండా నిర్మాణం పూర్తి అయ్యేదని స్థానికులు చెబుతున్నారు. ఎట్టకేలకు నిర్మాణం పూర్తి కాకుండానే రైల్వే గేట్ మూసివేయడంతో పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



దేశాభివృద్ధికి దిశా నిర్దేశం ఖమ్మం సభ







ఆర్టీసీ బస్సులో బయలుదేరిన మంత్రి ఎమ్మెల్యే

నవతెలంగాణ-మహబూబాబాద్

ఖమ్మంలో బిఆర్ఎస్ బహిరంగ సభ దేశాభివృద్ధికి దిశ నిర్దేశాన్ని చూపనిందని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మంత్రి సత్యవతి రాథోడ్ జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. జై బీఆర్ఎస్.... జై కేసీఆర్... నినాదాలతో మారుమోగిన జిల్లా... మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ కార్యకర్తలతో పాటు ఆర్టీసీ బస్సులోనే ఖమ్మం బహిరంగ సభకు బయలుదేరి వెళ్లారు. శంకర్ నాయక్ బస్సు టాప్ పైకి నిలబడి బయలుదేరి వెళ్లారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట మంత్రి సత్యవతి రాత్రి ఎమ్మెల్యే శంకర్ నాయక్ గిరిజన మహిళతో కలిసి నృత్యాలు చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలని నాయకులను ఆదేశించారు. దేశ రాజకీయాలను మలుపు తిప్పబోతున్న చారిత్రాత్మక సభకు ఖమ్మం వేదికైంది ఆనంది అన్నారు.దేశ చరిత్రలో ఒక మహత్తర ఘట్టం ఏర్పాటుకు ఖమ్మం వేదిక కాబోతుంది అన్నారు. వ్యవసాయమే ప్రధాన ఏజెంట్గా కేసీఆర్ జరుగుతుందన్నారు .నేడు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ ఆవిర్భావ సభపై దేశమంతా చర్చ జరుగుతుంది. తెలంగాణ పథకాలు దేశమంతా అమలు కావాలనేదే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యం అన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపుతో దేశంలోని నాలుగు జాతీయ పార్టీలు కదిలి, ఖమ్మంకు రావడం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. ఏడున్నర దశాబ్దాల కాంగ్రెస్, బిజెపిల పాలనలో రైతులకు ఒరిగింది ఏమీలేదు అన్నారు.మోడీ మాయాజాలానికి కాలం చెల్లింది అన్నారు. సరికొత్త తరం ప్రజల ఆంక్షలు నెరవేర్చడమే ముఖ్యమంత్రి కేసీఆర్ ముందున్న లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యవతి రాథోడ్‌తో పాటు శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చిన్నగూడూరు : మండల వ్యాప్తంగా 10 గ్రామ పంచాయతీల నుండి 59 బస్సులలో సుమారుగా 4000 మంది బుధవారం బీఆర్ఎస్ ఆవిర్భావ సభకు బయలుదేరారు. బస్సును బీఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు డీఎస్ రవిచంద్ర, వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాంసింగ్, మురళి, మంగ్యా నాయక్, వెంకన్న, మల్లయ్య, రమేష్ ఉన్నారు.

కొత్తగూడ : దేశంలో రాజకీయ పెనుమార్పులు చోటుచేసుకుంటున్నాయని, రానున్న రోజులు బిఆర్ఎస్ పార్టీవేనని ములుగు జిల్లా గ్రంధాలయ చైర్మన్, బిఆర్ఎస్ ఉమ్మడి కొత్తగూడ మండల ఇంచార్జ్ పోరిక గోవింద్ నాయక్, ఒడిసిఎంఎస్ వైస్ చైర్మన్ దేశిడి శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. బుధవారం ఖమ్మం జిల్లా కేంద్రంలో తలపెట్టిన దేశం కోసం, భారత బాగు కోసం అంటూ భారత రాష్ట్ర సమితి నిర్వహిస్తున్న తొలి బహిరంగ సభకు ఉమ్మడి కొత్తగూడ మండలం నుండి ప్రజా ప్రతినిధులు,టిఆర్ఎస్ జిల్లా మండల స్థాయి నాయకులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు, మండల అధికార ప్రతినిధి బానోత్ నెహ్రూ, బిఆర్ఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు ఈసం స్వామిలతో పాటు ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు తరలి వెళ్లారు.

గూడూరు : ఖమ్మంలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు జన సమీకరణలో భాగంగా గూడూరు మండలం నుండి 119 బస్సుల్లో, 40 ప్రైవేట్ వాహనాలలో బిఆర్ఎస్ శ్రేణులు తరలించారు. మండలం నుండి భారీ సంఖ్యలో బస్సులు చేరుకోగా నక్కబండ సమీపంలో మాజీ ఎంపీ సీతారాం నాయక్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ ఎండి కాసిం, జెడ్పిటిసి గుగులోత్ సుచిత్ర, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వేం వెంకట కృష్ణారెడ్డిలు జెండా ఊపి ప్రారంభించారు. బస్సుటాప్ పై కూర్చుని నాయకులు ఖమ్మంకు బయలుదేరారు.నాయకులు కొత్త ఉత్సాహాన్ని నింపారు. బిఆర్ఎస్ సభ విజయవంతం కోసం గత నాలుగు రోజులుగా నాయకులు కృషి ఫలించింది. గూడూరు మండలంలోని 39 గ్రామ పంచాయతీల నుండి గ్రామాల వారీగా ఇన్చార్జిలను వేసి ఎప్పటికప్పుడు మండల స్థాయి నియోజకవర్గం సమన్వయం బిఆర్ఎస్ ముఖ్య నాయకుల సమన్వయంతో జనాన్ని సమీకరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు టిఆర్ఎస్ జిల్లా నాయకులు బీరవెల్లి వేణుగోపాల్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్,వైస్ ఎంపీపీ ఆరే వీరన్న, సర్పంచుల ఫోరం అధ్యక్షులు ముక్క లక్ష్మణ్ రావు, మండల మహిళాఅధ్యక్షురాలు అయిలబోయిన సమ్మక్క, పార్టీ ఉద్యమకారుడు బానోతు రామన్న నాయక్ వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు గ్రామ పార్టీ అధ్యక్షులు సభకు వెళ్లారు.

సభకు తరలిన వారికి కృతజ్ఞతలు

ఖమ్మంలో జరిగిన టిఆర్ఎస్ ఆవిర్భావ మొదటి సభను విజయవంతం చేసిన బిఆర్ఎస్ జిల్లా, నియోజకవర్గ, గూడూరు మండల నాయకత్వానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గూడూరు మండలం నుండి 119 బస్సులు నలభై ప్రవేటు వాహనాలలో నియోజకవర్గంలోనే అధిక జనాన్ని సమీకరించి సభకు తరలించిన మండల బిఆర్ఎస్ నాయకత్వానికి, పార్టీ పిలుపుమేరకు భారీ సంఖ్యలో జనాన్ని సమీకరించి పంపిన గూడూరు మండల, గ్రామాల బిఆర్ఎస్ నాయకులకు, ప్రజాప్రతినిధులకు, కార్యకర్తలకు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నెల్లికుదురు : బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ తోనే అన్ని రంగాలుగా అభివృద్ధి చెందుతున్నదని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పరిపాటి వెంకటరెడ్డి జెడ్పిటిసి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి వర్కింగ్ ప్రెసి డెంట్ వ్యాసం రమేష్ అన్నారు. మండలంలోని వావిలాల స్టేజి వద్ద మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి, నెల్లికుదురు శ్రీరామగిరి మునిగల వీడు గ్రామాలతో పాటు వివిధ గ్రామాలకు చెందిన బస్సులను ఖమ్మంలో జరగబోయే మహాసభను ప్రజలను తరలించే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 85 బస్సులకు సుమారు 6000 మందిని తరలిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా కోఆర్డినేటర్ బాలాజీ నాయక్ వైస్ ఎంపీపీ జిల్లా వెంకటేష్ ఎంపీటీసీ ఆధూరి సుభాషిని కలదర్ రాజు నాయకులు కుమార్ శ్రీనివాస్ రెడ్డి చింతకుంట్ల యాకన్న బళ్ళు మురళి వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు రైతు సమన్వయ సమితి కమిటీలు మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.







కంటి వెలుగు క్యాంపులను పరిశీలించిన కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య







నవతెలంగాణ-జనగామ

జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి రేపటినుండి జరగబోయే కంటి వెలుగుల కార్యక్రమం నిర్వహణ పై బుధవారం జనగామ పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ, బాణాపురం, రఘునాథపల్లి,మండల కేంద్రంలలో ఏర్పాటు చేసిన క్యాంపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కంటి వెలుగుకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ నిర్వహిస్తున్న కార్యక్రమం అని రేపటినుండి పూర్తిస్థాయిలో వైద్య పరీక్షలు నిర్వహించి సంబంధిత వారికి కళ్ళజోడులు అందించాలని చెప్పారు. విధుల్లో అలసత్వం వహిస్తే సహించే ప్రసక్తి లేదని చెప్పారు. క్యాంపులలో అన్ని వసతులు కల్పించాలని వచ్చిన వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ క్యాంపులు నిర్వహణకు ఇప్పటికే ఆహ్వానాలు పంపించామని, ప్రజల్లో పూర్తి అవగాహన ప్రచారం కల్పించామని బ్యానర్లు వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం చేశామన్నారు. క్యాంపుల విజయవంతనికి మండల స్థాయికి ఒక జిల్లా అధికారి ప్రత్యేకంగా నియమించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆయన అన్నారు, ఈ తనిఖీల్లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎ.మహేందర్, రెవెన్యూ డివిజనల్ అధికారి మధుమోహన్, మున్సిపల్ కమిషనర్ రజిత, కంటి వెలుగు ప్రోగ్రాం అధికారి డాక్టర్ కె.భాస్కర్, జనగామ తాసిల్దార్ రవీందర్, క్యాంపుల నిర్వహణ సిబ్బంది తదితరులు ఉన్నారు.

తరిగొప్పుల : రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ అమీర్శెట్టి వీరేందర్ బుధవారం అన్నారు. మండల పరిధిలోని అక్కరాజుపల్లి గ్రామంలో సర్పంచ్ అధ్యక్షతన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం పై గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందత్వ రహిత తెలంగాణగా రాష్ట్రాన్ని మార్చేందుకు సీఎం కేసీఆర్ కార్యక్రమం చేపడుతున్నారని, కావున గ్రామంలో 18 సంవత్సరాల పైబడిన అందరూ కంటి వెలుగు కార్యక్రమంలో పరీక్షలు చేయించుకోవచ్చు అని, కంటి వెలుగు కార్యక్రమానికి వచ్చేటప్పుడు ఆధార్ కార్డు తప్పనిసరి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అమరేందర్ రెడ్డి, వార్డు సభ్యులు యాదగిరి, అంగన్వాడిలు రమ, రజిత, ఆశ స్వప్న, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రసాద్, కారోబార్ అక్తర్ తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘనపురం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో పరీక్షలు చేయించుకుని సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ అంజయ్య ప్రజలకు పిలుపు నిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని కంటి పరీక్ష శిబిరంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆట పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. 18 ఏళ్ల పైబడిన వాళ్లందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. కళ్లద్దాలు అవసరమైన వారికి ఉచితంగా అందిస్తారని ఆపరేషన్ అవసరమైతే ఉచితంగా చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్లికార్జున్, తహసిల్దార్ అంజయ్యలతో పాటు కళాకారులు గట్టగల్ల సంజీవ, జనగామ శంకర్, పిన్న మల్ల సాంబయ్య,, కారుపోతులు సోమయ్య, గడిపే బాలయ్య, లోహిత రవి, ముక్కెర సంపత్ కుమార్, తిప్పర్తి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సర్వేల పేరుతో మోసం చేస్తే గుణపాఠం తప్పదు

తహసిల్దార్ కార్యాలయం ఎదుట లబ్ధిదారుల ధర్నా

నవతెలంగాణ-జనగామ

మూడో విడత ఇందిరమ్మ ఇండ్ల సర్వేల పేరుతో పేద లబ్ధిదారులను మోసం చేస్తే గుణపాఠం తప్పదు అని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. తక్షణమే లబ్ధిదారులకు ఇల్లు అప్పగించాలి అని డిమాండ్ చేస్తూ జనగామ పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత వహించగా సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పాల్గొని మాట్లాడుతూ గత 12 సంవత్సరాల క్రితం పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 1147 పట్టాలకు సర్వేల



పేరుతో రెవెన్యూ అధికారులు వాటిలో 660 పేర్లు మిగిల్చారన్నారు.సర్వేలో గత కలెక్టర్ వినయ్ కృష్ణా రెడ్డి, ఇప్పుడు ఉన్నటువంటి ఆర్డిఓ మధుమోహన్, తాసిల్దార్ రవీందర్‌లు సర్వే చేసినటువంటి 660 మందికి పట్టాలిచ్చి ఇండ్లు అప్పగించాలని డిమాండ్ చేశారు. గతంలో అనేకసార్లు కలెక్టర్ కార్యాలయం, ఆర్డిఓ తాసిల్దార్ కార్యాలయాల ఎదుట లబ్ధిదారులు ధర్నాలు నిర్వహించిన సంఘటనలు ఉన్నాయన్నారు. మళ్ళీ సర్వేల పేరుతో ప్రజలను గందరగోళం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. ఇప్పటికైనా సర్వేలు మానుకొని ప్రజలకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాపర్తి రాజు, జిల్లా కమిటీ సభ్యులు భూక్య చందు నాయక్, పిఎస్ఎం జిల్లా కార్యదర్శి బొట్టు శివ, పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, సంఘం నాయకులు ఎండి గౌసియా, కొన్నేశాంత, సంతోష, విజయ లక్ష్మీ, ఎండి.నాజియా, మల్లమ్మ, ఎల్లమ్మ, రాధిక అన్నపూర్ణ, వెంకటేశ్, కుమార్, కళ్యాణ్, పాల్గొన్నారు.

క్రీస్తు ప్రేమను ప్రపంచానికి తెలియచేయాలి : జాన్ ప్రభాకర్

నవతెలంగాణ-తొర్రూరు



క్రీస్తు ప్రేమను ప్రపంచానికి తెలియచేయాలని ఎఫ్ఎసిఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు జాన్ ప్రభాకర్ అన్నారు. బుధవారం ఎఫ్ఎసిఎస్ దైవ సేవకుల సహవాస కుడికను డివిజన్ అధ్యక్షులు ధర్మారపు డేవిడ్ రాజ్ అధ్యక్షతన క్రీస్తుసంఘం సువార్త శక్తి పరిచర్యలు తొర్రురు నందు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తొర్రుర్ డివిజన్‌లోని సేవకులు అందరూ కలిసి దేవుని పరిచర్యలో ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. సేవకులు అంత ఐక్యతగా మెలగాలని క్రీస్తు ప్రేమను ప్రపంచానికి తెలియజేయలని సూచించారు. ఈ ఫెలోషిప్‌ని బలోపేతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు విక్టర్ పాల్, ఇశ్రాయేల్, ఆనందరావు, డివిజన్ నాయకులు తిమోతి,రంజిత్ పాల్, ప్రవీణ్ నాయక్, యాకోబు, మహేందర్, జేసుదాసు, పీటర్, నిరీక్షన్‌లు పాల్గొన్నారు.

శ్రమను దోచుకుంటున్న కార్పొరేట్ కంపెనీలు

ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్యం

నవతెలంగాణ-తొర్రూరు



కార్మికుల శ్రమశక్తిని దోచుకొని ధనికులకు లబ్ది చేకూరుస్తున్న మోడీ ప్రభుత్వం రెక్కలు ముక్కలు చేసుకుని చెమటలు చిందిస్తున్న కోట్లాదిమంది దేశ శ్రామిక వర్గ శ్రమ శక్తిని దోచి పిరికడు మంది పెట్టుబడిదారులను పెంచి పోషిస్తున్న మోడీ ప్రభుత్వ విధానాలపై పోరాడాలని భారత కార్మిక సంఘాల సమైక్య మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లా కంటి సూర్యం అన్నారు. తొర్రూర్‌లోని ఐఎఫ్టియు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగించారు. భారత దేశం పేదరికంలో, ఆకలి చావులలో నిరుద్యోగులు ఒకవైపు పెరుగుతుంటే, అపర కుబేరులంతా మరోవైపు అభివృద్ధి చెందుతున్నారని అన్నారు.మనకు మంచి రోజులు వస్తున్నాయి అంటూ అధికారంలోకి వచ్చిన మోడీ కార్మిక వర్గానికి రక్షణగా ఉన్న చట్టాలను రద్దుచేసి పెట్టుబడిదారులకు, పారిశ్రామిక అధిపతిలకు అనుకూలంగా ఉంటున్న లేబర్ కోడ్స్ తీసుకొచ్చారని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వారికి అప్పజెప్పి నిరుద్యోగాన్ని రోజురోజుకు పెంచుతున్నాడని ఆరోపించారు.పెరుగుతున్న ధరల భారంతో అసంఘటిత రంగాల కార్మికులు దోపిడీకి గురవుతున్నారని ఆందోళన వెలిబుచ్చారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం కాంట్రాక్ట ఔట్సోర్సింగ్ విధానాలను రద్దు చేస్తానని ఇచ్చిన మాటని తుంగలో తొక్కాడని ఆరోపించారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని టీఆర్ఎస్ ప్రభుత్వాలు అనుసరిస్తున్న పలు కార్మిక వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో భారత కార్మిక సంఘాల సమైక్య జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి, జిల్లా సహాయ కార్యదర్శి కే భాస్కర్ రెడ్డి, జిల్లా కోశాధికారి కే సంపత్, జిల్లా నాయకులు బాలు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికుల రక్షణకు చట్టం చేయాలి

ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర నాయకుడు వీరన్న

నవతెలంగాణ-పెద్దవంగర



వ్యవసాయ కార్మికుల రక్షణ కోసం సమగ్ర వ్యవసాయ కార్మిక చట్టం చేయాలని ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముంజంపల్లి వీరన్న అన్నారు. వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం తీసుకురావాలని కోరుతూ బుధవారం తహశీల్దార్ రమేష్ బాబుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికులకు భద్రత కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. రాష్ట్రంలో 60 లక్షల మంది వ్యవసాయ కార్మికులు ఉన్నారని, వారికి నేటికీ వేతన చట్టం లేకపోవడం బాధాకరమన్నారు.1948 మార్చి 15న కనీస వేతనాలు చట్టం చేసిన సంపూర్ణంగా అమలుకు నోచుకోలేదని పేర్కొన్నారు. వ్యవసాయ కార్మికులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే వెంటనే సమగ్ర వ్యవసాయ కార్మిక చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలకు ప్రభుత్వ మిగులు భూములను పంపిణీ చేయాలన్నారు. గ్రామాల్లో వ్యవసాయ కార్మికుల పేర్లు నమోదు చేసి, గుర్తింపు కార్డులతో పాటుగా, పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. అర్హులైన వ్యవసాయ కార్మికులకు ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్స్, ఇంటి నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సహాయం అందించాలన్నారు. కార్మికులకు ప్రభుత్వమే ప్రీమియం చెల్లిస్తూ, జీవిత బీమా సౌకర్యంతో ఆదుకోవాలని వ్యాఖ్యానించారు. జనవరి 17 నుంచి 24 వరకు అన్ని మండలాల్లో, డివిజన్, జిల్లా కేంద్రాలలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నామని, కార్మికులకు పటిష్టమైన చట్టాలను అమలు చేయకపోతే రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు బండపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులను 40 రోజులు కూడా చేపట్టడం లేదన్నారు. సకాలంలో వేతనాలు చెల్లించకపోగా, కార్డుల ఏరివేత కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం చేపట్టడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐపీకేఎంఎస్ జిల్లా నాయకులు గుగులోతు పూల్ సింగ్, రాములు, వెంకన్న, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

అఖిలపక్షం నాయకుల ముందస్తు అరెస్టులు

సీపీఎం అధ్వర్యంలో పలు గ్రామాలలో నిరసనలు

నవతెలంగాణ-గార్ల



ఖమ్మంలో జరిగిన సియం కేసీఆర్ బహిరంగ సభ నేపథ్యంలో సీతారామ ప్రాజెక్ట్ భూ నిర్వసితులకు నష్టం పరిహారం చెల్లించాలని, రాంపురం చెక్ డ్యాం పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణంకు నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్న అఖిలపక్షం నాయకుల అక్రమ అరెస్టులను ఖండించాలని కందునూరి శ్రీనివాస్, కట్టెబోయిన శ్రీనివాస్, జి.సక్రులు కోరారు. సియం కేసీఆర్ బహిరంగ సభ నేపథ్యంలో మండల అఖిలపక్షం నాయకులు, సీతారామ ప్రాజెక్ట్ భూ నిర్వసితులు,బ్రిడ్జి సాధన కమిటీ సభ్యులను ఎస్సై బానోత్ వెంకన్న అధ్వర్యంలో పోలీసులు ముందస్తు అరెస్టులు చేసి పోలీస్ స్టేషనులో నిర్బంధించారు. ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాల కాలంగా రాంపురం ప్రాంత ప్రజలు చెక్ డ్యాం వరదల కారణంగా అనేక ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని మండిపడ్డారు. పుల్లూరు, బుద్దారం రెవెన్యూ గ్రామాల నుండి ప్రభుత్వం సీతారామ ప్రాజెక్ట్ కాలువ నిర్మాణంలో భూములు కోల్పోతున్న పేద, మధ్య తరగతి రైతులకు చెల్లిస్తామని మూడు సంవత్సరాలు దాటుతున్న నేటి వరకు నష్టపరిహారం చెల్లించ లేదని ఆవేదన వెలిబుచ్చారు. సియం బహిరంగ సభ నేపథ్యంలో అఖిలపక్షం నాయకులను అరెస్టులు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధామని అరెస్టులను ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు. అరెస్టయిన వారిలో అఖిలపక్షం నాయకులు కె.ఈశ్వర్‌లింగం, సర్పంచ్ కుసిని బాబురావు, ఉపసర్పంచ్ బి.లోకేశ్వరావు, బ్రిడ్జి సాధన కమిటీ సభ్యులు,నాయకులు ఎ.వెంకటేశ్వర్లు, జె.వెంకన్న, కె.సత్యంగౌడ్, వి.మోహన్, ఎస్.వెంకటేశ్వర్లు, బి.రాజేష్, యం.లోకేష్, శ్రీను తదితరులు ఉన్నారు.

అరెస్టులు నిరసిస్తూ సీపీఎం అధ్వర్యంలో అందోళనలు


అఖిలపక్షం నాయకులు, సీతారామ ప్రాజెక్ట్ భూ నిర్వసితులు,బ్రిడ్జి సాధన కమిటీ సభ్యులను పోలీసులు ముందస్తుగా అక్రమంగా అరెస్టులు చేయడాన్ని నిరసిస్తూ సిపిఎం, గిరిజన సంఘాల అధ్వర్యంలో పినిరెడ్డిగూడెం, గార్ల, పెద్ద కిష్టాపురం, గోపాలపురం, ముల్కనూరు తదితర గ్రామాలలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బి.హరి, వి.వెంకటేశ్వర్లు, ఐ.గోవింద్, యం.శాంతి కుమార్, ఎ.వీరాస్వామి, ఎల్లయ్య, ఉపేందర్ రెడ్డి, నాగమణి తదితరులు ఉన్నారు.

పలువురు నాయకుల పరామర్శ

ముందస్తుగా అరెస్టు చేయబడి పోలీసు స్టేషనులో ఉంచిన అఖిలపక్షం నాయకులను ముల్కనూరు ఎంపిటీసి మాళోత్ వెంకట్ లాల్, ఉప సర్పంచ్ కె.మహేశ్వరావు, టిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డిలు మద్దతు తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



మండలంలో చాగల్ గ్రామానికి శెట్టె సుకన్య (26) అనారోగ్యంతో మరణించగా బుధవారం జిల్లా కబడ్డీ అసోసిషన్ జిల్లా అధ్యక్షుడు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పోగుల సారంగపాణి బుధవారం మృతురాలి దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల రవీందర్, సత్తు రాములు, ఆకుల నర్సింగం, భాస్కుల సుధాకర్, బిఆర్ఎస్ గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు పొన్న రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

ముంబై కురుమ సంఘం ఆర్థిక సహాయం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్ల గ్రామానికి చెందిన మన సంఘం సభ్యుడు ఆయన గొరిగే చిన్న శ్రీనివాస్ అకాల మరణం చెందారు. బుధవారం ముంబై కురుమ సంఘం ఆధ్వర్యంలో వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని ఓదార్చే వారికి కురుమ సంఘం తరపున అధ్యక్షులు గవ్వల చిన్న శ్రీనివాస్ ఆధ్వర్యంలో 7,500 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ముంబై ఉపాధ్యక్షుడు చంద్రమౌళి కార్యవర్గం సభ్యులు బొరెల్లి సిద్దులు, మలగా వెంకటేష్, కురుమ సంఘం సభ్యులు కంచర్ల రూపేష్, బడికి మహేష్, స్థానిక వీరయ్య, కుక్కలకొండ సిద్దయ్య, దేవర శ్రీశైలం, గొరిగే పెద్ద శ్రీనివాసు, చిన్న శ్రీనివాస్,ప్రముఖ కాంట్రాక్టర్ బుసెట్టి శ్రీనివాస్, కేమిడి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ నుండి బీజేపీలోకి చేరిక



నవతెలంగాణ-నడికూడ

మండలంలోని సర్వాపూర్‌కు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు బిజెపి పార్టీ పరకాల పట్టణశాఖ అధ్యక్షులు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో బీజేపీలో చేరగా మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రతి ఒక్కరూ భారతీయ జనతా పార్టీ బలోపేతానికి సైనికుల పని చేయాలని వచ్చే ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్వాపూర్ గ్రామానికి చెందిన కార్యకర్తలు భోగి రాజ్‌కుమార్, జన్ను నరేష్, మోరే తిరుపతి, దండు బాబు, అన్నేబోయిన అనిల్, మోరేనాగరాజు, దండుశ్రీకాంత్, దండుసది, మీనుగు మహేష్‌లు ప్రధాని సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై పార్టీలో చేరామన్నారు.

బాధిత కుటుంబానికి నాగుర్ల పరామర్శ



నవతెలంగాణ-నడికూడ

మండలంలోని కౌకొండ గ్రామంలో మాజీ కో-ఆప్షన్ సభ్యుడు రఫీ తండ్రి మహ్మద్ భాష ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర రైతు రుణవిమోచన కమిషన్ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు ఓదార్చి, పరామర్శించారు. ఈ సందర్భంగా నాగుర్లమాట్లాడుతూ ఆపదలోఉన్న వారికి ఆదుకుంటానని బాధిత కుటుంబానికి భరోసా కల్పించారు. ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ వారిలో ధైర్యాన్నినింపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మేడిపల్లి శోభన్ బాబు, సర్పంచ్ మేకల రమేష్, ఎంపీటీసీ మేకల సతీష్, మండల అధికార ప్రతినిధి లింగాల తిరుపతి, మాజీ సర్పంచ్ అల్లే శ్రీనివాస్, గ్రామ కమిటీ మాజీ అధ్యక్షుడు శంకర్, సీనియర్ నాయకుడు పసుల శంకర్, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకల రవి, బిఆర్ఎస్ నాయకులు జెండా రాజేష్, భలేరావ్ మనోహర్‌రావు, లోకాటి నగేష్, వాంకేరాజు, విద్యా వేత్త పెర్వల లింగమూర్తి, వరికేల కిషన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

భోజనశాల భూమిపూజ శంకుస్థాపన



నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట పట్టణం 62వ డివిజన్ సోమిడీ లోగల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మన ఊరుమనబడి కార్యక్రమంలో భాగంగా రూ.17 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. పాఠశాల ఆవరణలో భోజనశాల డైనింగ్ హాల్ నిర్మాణానికి బుధవారం భూమిపూజ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ హాజరై పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డివిజన్ అభివద్ధి లక్ష్యంగా అభివద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు జి.నెహ్రూ, సతీష్, ఉపాధ్యాయులు సభ్యులు, ఏఈఎస్ ఉదయ్, వెంకటస్వామి, అనిత, బుర్ర హరి తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ సంఘం నూతన అధ్యక్షునిగా శ్రీధర్



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింత నెక్కొండ గ్రామం లో బుధవారం శ్రీరామ సంఘం 18 వ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా దర్శోజు దేవేందర్, అధ్యక్షుని గా కుడికాల శ్రీధర్, ఉపాధ్యక్షునిగా సూరినేని సుధీర్ రావు, ప్రధాన కార్యదర్శిగా మాదూరి రాజు, సంయుక్త కార్యదర్శిగా కుడికాల మోహన్, కోశాధికారిగా మామిండ్ల శ్రీనివాస్, ముఖ్య సలహాదారులుగా భూక్య రాములు, నల్లపు రాములు, తౌడోజు రమేష్, ఆడిట్ కమిటీ సభ్యులుగా పల్లెపాటి ప్రభాకర్ రావు, పూజారి రాజు, క్యాషియర్లుగా బొల్లం రవి, పేరాల దేవేందర్ రావు, శివరాత్రి రాజు ఎన్నికయ్యారు. ఎన్నికైన కమిటీ సభ్యులచే రిటైర్డ్ ఉపాధ్యాయుడు కుడికాల వెంకటేశ్వర్లు ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం సంఘం వ్యవస్థాపకుడు అక్కినపెల్లి సతీష్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో 18 సంవత్సరాలుగా అత్యంత క్రమశిక్షణతో, ఆదర్శవంతంగా సంఘ కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని అన్నారు. అధ్యక్షుడు కుడికాల శ్రీధర్ మాట్లాడుతూ రెండేళ్ల కిందట సంఘ అవసరాలకు ఎకరం భూమి కొనుగోలు చేయడం జరిగిందనీ, ఆ స్థలంలో భవన నిర్మాణం చేపడతామనీ, సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

బాధిత కుటుంబాలకు మాజీ జెడ్పీటీసీ పరామర్శ



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని రోళ్లకల్ మాజీ సర్పంచ్ లూనావత్ భీలు నాయక్ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం మాజీ జడ్పీటిసి మేడిశెట్టి రాములు పరామర్శించారు. అలాగే మండలంలోని తురుకల సోమారం మాజీ సర్పంచ్ మందడపు హనుమంతరావు మృతి చెందగా హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కోఆప్టెడ్ సభ్యులు మహమ్మద్, గోనె సంపత్, కంటెం ఏకాంతం పూసాల సంతోష్, సర్పంచ్ రాపాక రేణుకానాగయ్య చిన్నం లక్ష్మీనారాయణ, అజ్మీరా దేవేందర్, బానోత్ సూర్య తదితరులు పాల్గొన్నారు.

అంధత్వ నివారణే ప్రభుత్వ ధ్యేయం



నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలందరి అంధ త్వ నివారణ కోసం ప్రతిష్టాత్మకంగా రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపడుతుందని, ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మం డల స్పెషల్ ఆఫీసర్, ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ హరిప్రసాద్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాల, సూర్య నాయక్ తండ గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేస్తున్న కంటి వెలుగు పరీక్ష శిబిరాలను బుధవారం ఆయన సందర్శించి పరిశీలించారు. రెండు టీమ్ల వైద్య సిబ్బందితో మాట్లాడి ఈనెల 19న ప్రారంభించనున్న కంటి వెలుగు శిబిరా నికి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్వరగా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని సర్పంచులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆమంచ కష్ణమూర్తి, పిహెచ్‌సి వైద్యాధికారి సాయికష్ణ, సర్పంచులు భూక్య రమేష్, కందగట్ల రవి, పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఖమ్మం సభ చరిత్రలో లిఖించబడాలి



పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నవతెలంగాణ-రాయపర్తి

ఖమ్మంలో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ మొదటి ఆవిర్భావ సభ అఖండ విజయం చరిత్రలో సువర్ణాక్షరాలతో లికించబడే విధంగా ప్రజలు తరలివస్తున్నారని పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు పెద్దసంఖ్యలో తరలి వెళ్తున్న నేపథ్యంలో మండలం నుండి వెళ్తున్న బస్సులను మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్‌చైర్మన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు జెండాలు ఊపి ప్రారంభించారు. ప్రతి గ్రామంలో నుండి వందల సంఖ్యలో ప్రజలు స్వచ్ఛందంగా ఆటపాటలతో సందడి చేస్తూ సభకు వెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణగడ్డపై మరొక నూతన అధ్యాయం మొదలుకానుందన్నారు. ఖమ్మంలో నిర్వహించే సభ రాజకీయ అవసరాల కోసం కాదని రాష్ట్ర అభివృద్ధిని, ఔన్న త్యాన్ని దేశానికి చాటి చెప్పడానికి నిర్వహించడం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. మండల వ్యాప్తం గా పల్లెపల్లె నుండి తమ పిలుపుమేరకు సభకు వస్తు న్న ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

మండల ప్రజ లు బీఆర్ఎస్ జన ప్రభంజనాన్ని చూపెట్టడం సంతో షకరం అని కొనియాడారు. రైతుబంధు మండల కో-ఆర్డినేటర్ ఆకుల సురేందర్ రావు యాదవ రాజుల డోలువాయిద్యాన్ని వినసొంపుగా వాయిస్తూ చేసిన నృత్యం అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు నరసింహనాయక్, జిల్లా నాయకులు బిల్లా సుధీర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు ఎండి.నయీం, ఎస్సీసెల్ నాయకులు గబ్బేటబాబు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షుడు గారె నర్సయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుగులోత్ జాజునాయక్, బిసిసెల్ మండల అధ్యక్షుడు చెవ్వ కాశీ, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రెంటలా గోవర్ధన్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఐత రాంచందర్,వివిధగ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అనుబంధ సంఘాలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

భూ కబ్జాలకు కేరాఫ్‌గా ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

నగరంలోని భూ కబ్జాలకు పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్, కొందరు కార్పొరేటర్లు కేరాఫ్ అడ్రస్‌గా మారారని కబ్జాలకు పాల్పడుతున్న పోలీసు, రెవెన్యూ అధికారులు, బీఆర్ఎస్ నాయకులపై ప్రజలు ధైర్యంగా ఫిర్యాదులు చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం హన్మకొండలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేలకు ఏజెంట్లుగామారి కొంతమంది కార్పొరేటర్లు, పోలీస్ , రెవెన్యూ అధికారులు కబ్జాలకు పాల్పడుతున్నారని వారిని ప్రజలు నగరం నుండి తరిమికొట్టాలన్నారు. భూకబ్జాలకు పాల్పడిన కార్పొరేటర్‌ను వెంటనే బర్తరఫ్ చేసి చట్టారీత్యా చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలన్నారు. బీఆర్ఎస్ నాయకులు భూకబ్జా వారికి కొత్తేమి కాదు, భూ కబ్జా అనేది వారి ఇంటి పేరు, అది వారి పట్టా. ఇదివరకు టైర్ రెట్రేడింగ్ ఫ్యాక్టరీ, హన్మకొండ నడిబోడ్డున ఉన్న కూడా కాంప్లెక్స్ కూడా బినామీ పేరులతో తమ అనుచరులకు అప్పజెప్పింది మీరు కాదా ? అని ఇక మిగిలింది పోలీస్ హెడ్‌క్వార్టర్, ప బ్లిక్ గార్డెన్ లు మాత్రమేనన్నారు. ముఖ్యమంత్రి లక్ష లకోట్లు, ఎమ్మెల్యేలు వందల కోట్లు, కార్పొరేటర్లు ఎంత అందితే అంతదోచుకు తింటున్నారు.గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్‌లోని కొందరు కార్పొరేటర్లు లైసెన్స్ కబ్జాకోరులుగా కబ్జాలకు పాల్పడుతూ ప్రజలను గోస పుచ్చుకుంటున్నారని వారికి ముఖ్య నాయకుడు ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ అన్నా రు. సరైన ఇంటి పత్రాలు తమదగ్గర ఉన్నా కూడా వారిని భయభ్రాంతులను చేస్తూ బెదిరించి సెటిల్మెం ట్ పేరుతో దందాలు చే స్తూ సామాన్యుల రక్తం పీల్చుకుతింటున్నారన్నారు. ప్రజాసేవను మరిచి ప్రజా సంక్షేమం, అభివృద్ధి గాలికొదిలేసిన వీళ్ళు ప్రజా రక్షకులా ? వీరు ప్రజా భక్షకులా ? ఏమనాలి ? భూములు కబ్జా చేసిన ఈ నాయకులే మళ్లీ వీరే నీతి వల్లించే మాటలు మాట్లాడుతున్నారు.

మొన్న మేము పెట్టిన ప్రెస్ మీట్‌కు కౌంటర్‌గా వేముల శ్రీనివాస్, మరోమాజీ కార్పొరేటర్ మా ట్లాడుతూ మేముభూకబ్జాలకు పాల్పడితే నిరూపిం చండి మేము ఎక్కడికంటే అక్కడికివస్తాం, మేముమా ఎమ్మెల్యే అని మాట్లాడారు కదా ఇది ఏంటి ? అని ప్రశ్నించారు. భూకబ్జాదారులు ఎవరో తెలిసిందిగా మీ అనుచరుడి పేరే కదా ఈ రోజు వచ్చినా వార్తా పత్రికల్లో, అతనిపై ఏయే సెక్షన్ల కింద కేసు నమోదైందో మరి ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ దీనికి జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. దీనికి ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ ఏం జవాబు చెపుతాడు, అతని దగ్గర దేనికి జవాబు లేదు.ప్రజలరా మీరు భయపడకుండా మీ భూములను ఆక్రమించిన బెదిరిస్తున్న బిఆర్ఎస్ నాయకులపై ధైర్యంగా పోలీసుకమీషనర్‌ను సంప్రదించాలని కార్పొరేటర్‌పై ఫిర్యాదుచేసిన వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. భూముల కబ్జాలకు పాల్పడ్డ నాయకులపై బాధితులు కంప్లైంట్ ఇవ్వాలని వారికి అండగా ఉంటామన్నారు. పోలీసు కమీషనర్ వద్ద కూడా మీ సమస్య పరిష్కారం కాకపోతే కాంగ్రెస్ పార్టీని సంప్రదిస్తే తప్పకుండా ప రిష్కారం చేస్తామని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో వర్ధన్నపేట నియోజకవర్గ కో-ఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్, కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, టీపీసీసీ ప్రధానకార్యదర్శి కూచన రవళి, మహిళా కాంగ్రెస్ హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు బంక సరళ, జిల్లాఎస్సీ డిపార్టుమెంటు చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, కో-ఆర్డినేటర్ ఆర్షం అశోక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేకల ఉపేందర్, డివిజన్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు నగర కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్లను 52 శాతానికి పెంచాలి

బీఎస్పీ వరంగల్ జిల్లా అధ్యక్షులు మంద శ్యామ్



నవతెలంగాణ-సుబేదారి

బీసీ రిజర్వేషన్లను జనాభా దామాషా ప్రకారం 52 శాతం పెంచాలని డిమాండ్ చేస్తూ కోటి సంతకాల సేకరణ చేశారని బీఎస్పీ వరంగల్ జిల్లా అధ్యక్షులు మందశ్యామ్ అన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం కలెక్టరేట్ కార్యాలయం ముందు జనాభా దామాషా ప్రకారం బీసీల రిజర్వేషన్ 52 శాతానికి పెంచాలంటూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్ ప్రొఫెసర్ వెంకటనారాయణ, రాష్ట్ర కార్యదర్శి మాదారపు రవికుమార్, ఉమ్మడి వరంగల్ జిల్లాల బీసీ సంఘం అధ్యక్షులు వేణుగోపాల్ గౌడ్, నాయని భరత్ కుమార్ హాజరై సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాసాని రమేష్ కోశాధికారి వేల్పుల రవి నియోజకవర్గ అధ్యక్షులు డేగల శ్రీనివాస్ ముదిరాజ్ చాతర్ల వేణుగోపాల్ మరియు జోనల్ మహిళా కన్వీనర్ రజిత ,పద్మ, నియోజకవర్గ మహిళా కన్వీనర్లు సోమ లక్ష్మీ, వరంగల్ తూర్పు అధ్యక్షులు జన్ను భరత్,మండల కన్వీనర్లు , మౌనిక, ఓంకార్ యాదవ్, రాజేశ్వరి,జన్ను అనిల్ కుమార్, కష్ణ గౌడ్, పుస్తెతలయ్య బహుజన నాయకులు, వంద మంది పైగా పాల్గొనడం జరిగిందని వారు తెలిపారు.

చిరు ధాన్యాల సాగుతో రైతుకు గిట్టుబాటు : ఉషాదయాళ్



నవతెలంగాణ-వర్ధన్నపేట

చిరుధాన్యాలు సాగుతూ రైతులకు అధికగిట్టుబాటు కలుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి ఉషాదయాల్ అన్నారు. 2023 సంవత్సరమును అంతర్జాతీయ మిల్లెట్ దినోత్సవంగా భారత్ దేశంలో గుర్తించడం జరిగింది. అందులో భాగంగా బుధవారం వర్ధన్నపేట మండలం ఇల్లంద రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి డి.రాంనర్సయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులు రైతు మహిళలకు చిరు ధాన్యాల సాగుపై అవగాహన కల్పించడం జరిగింది. ఈఅవగాహన కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి ఉషాదయాల్ మాట్లాడుతూ చిరుధాన్యాలైన జొన్నలు, కొర్రలు, సామలు, రాగులు, అరికెలు, అండ్రు కొర్రలు, ఊదలు,వరిగలు మొదలైన పంటలు సాగు చేసుకోవచ్చు అని అన్నారు. 70 నుండి 110రోజులలో వీటి పంట కాలం పూర్తి కావడం ద్వారా త్వరగా రైతు చేతికి ఆదాయం వస్తుందన్నారు. సన్న , చిన్న కారు రైతులు సాగు చేసుకోవచ్చు అని తెలిపారు. ఈ పంటలు అన్నిరకాల వాతావరణంకి అనుకూలమని, ఈ పంటలన్నీ కూడా బీడు భూములలో సాగుకు పనికిరాని ఖాళీగా ఉన్నటువంటి నేలల్లో సాగు చేయవచ్చు అని అన్నారు. వీటిని అంతర పంటలుగా కూడా సాగు చేసుకోవచ్చన్నారు. వీటిని పేదవాడి సూపర్ ఫుడ్ గా పిలవబడుతుంది.ఈ పంటలు బెట్టను తట్టుకుంటాయి. పశుగ్రాసంగా కూడా ఉపయోగపడతాయి.

ఈ చిరుధాన్యాలలో 12 నుండి 14 రకాల ప్రోటీన్స్ ఉంటాయి.వరి గోధుమతో పోల్చుకున్నట్లు యితే రెండుశాతం అధికంగా ఉంటాయి. అధిక జీర్ణశక్తిని కలిగి పీచు పదార్థాన్ని కలిగి ఉంటాయి. వుదరకోశ, గుండె సంబంధిత వ్యాధులు రాకుండా ఆరోగ్యాన్ని కాపాడతాయి. చిరుధాన్యాలు తినడం వలన రక్తహీనత తగ్గడమే కాకుండా రక్తంలో చక్కెర శాతాన్ని తగ్గిస్తాయి. ఈ చిరుధాన్యాలు తినడంవలన కాలేయం ఊపిరితిత్తులు మూత్రపిండాలకు వచ్చే వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చు.

కార్యక్రమంలో భాగంగా రైతుల అవగాహన కోసం చిరుధాన్యాలతో తయారుచేసిన ఆహార పదార్థాలతో ఫుడ్ ఫెస్టివల్‌ని, చిరుధాన్యాలపై అవగాహన పెంపొందించడం కోసం గ్రామంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఏడిఏ సురేష్, డాట్ సెంటర్ కోఆర్డినేటర్ నరసయ్య, ఎన్ఎఫ్ఎస్ఎం కన్సల్టెంట్ సారంగం, చిరుధాన్యాల ఉత్పత్తిదారు పాటిల్, మామునూరు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త సౌమ్య, సర్పంచ్ సుంకరి సాంబయ్య, ఎంపీటీసీ గుడిశాల శ్రీనివాస్, రైతుకన్వీనర్ నాంపల్లి వెంకన్న, ఉపసర్పంచ్ మద్ది రాజకుమార్, మండల కో-ఆప్షన్ సభ్యుడు భాష, ఐకేపీ సీసీ గోలి కొమురయ్య, రైతుబంధు సమితి సభ్యులు వంగాల రామచంద్రారెడ్డి, నాంపల్లి యాకయ్య, ఆత్మ డైరెక్టర్ సంతోష్, ఏఈఓ లు జగదీష్, చందన, కార్తీక్, మౌనిక, కావ్య తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీని సందర్శించిన జిల్లా కలెక్టర్



నవతెలంగాణ-దామెర

దామెర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పిహెచ్‌సిలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటూ ఉండటం వలన ఆసుపత్రికి వచ్చే ప్రజలకు తగిన సదుపాయాలు ఏర్పాట్లు చేసి మంచి పరీక్షలు చేసి చికిత్సను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్ఓ సాంబశివరావు, ప్రోగ్రాంఆఫీసర్ లలితాదేవి, స్పెషల్ ఆఫీసర్ మాధవి లత, ఎంపీడీవో వెంకటేశ్వర రావు, ఎమ్మార్వో రియాజుద్దీన్, మెడికల్ ఆఫీసర్ మంజుల సిబ్బంది పాల్గొన్నారు.

సబ్‌రిజిస్ట్రార్ సేవలు అభినందనీయం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

అధికారిణిని సన్మానించిన హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ రాజేష్ ఖన్నా హనుమకొండ జిల్లా బిమదేవరపల్లి సబ్ రిజిస్టర్ భాగ్యలక్ష్మిని తెలంగాణ గంగపుత్ర సంఘం వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర కలిశారు. అనంతరం అధికారిణికి పుష్పగుచ్చం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ నూతన సంవత్సర 2023 డైరీని సబ్ రిజిస్టర్ కు అందజేశారు. వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీకి సంబంధించిన ప్లాట్స్ రిజిస్ట్రేషన్లు చేయడంలో భీమదేవరపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయ ఉద్యోగులు అందిస్తున్న సేవలు అభినందనీయమని డైరెక్టర్ రాజేష్ ఖన్నా గంగపుత్ర ప్రశంసించారు. కార్యక్రమంలో వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ కార్యాలయ ఉద్యోగి నాగుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతికి అంబేడ్కర్ సంఘం సన్మానం



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడపాక గ్రామానికి చెందిన కలువాల తిరుపతి గ్రూప్ 1 ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించి మెయిన్స్‌కు అర్హత సాధించారు. తిరుపతిని బుధవారం గ్రామంలోని అంబేద్కర్ సెంటర్లో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు శాలువా, పూలమాలతో సత్కరించారు. యువకులు తిరుపతిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షులు కోగిల రవివర్మ, ఎస్ఎంసిచైర్మన్ రవీందర్, మాజీ సర్పంచ్ రాజయ్య, మంద కుమార స్వామి, నాగరాజు, రాజేష్, రాజ్ కుమార్, రాకేష్, ఐలయ్య పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి చేయూత



నవతెలంగాణ-ఐనవోలు

ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన తమే కొమురయ్య కుటుంబాన్ని సర్పంచ్ కట్కూరి రాజమణిబెన్‌సన్, రిటైర్డ్ ఉపాధ్యాయుడు నీరటి వెంకటనర్సయ్య, వార్డు సభ్యులు బోక్కల నారాయణ, పులిగారి వెంకన్న, గ్రామ నాయకులు ఉసిల్ల రమేష్, మినుముల వెంకన్న గౌడ్, పోస్టు ఎల్లయ్య, కొరివి వెంకటస్వామి, చెరుకు వెంకటస్వామి, భుపాతిలు బుధవారం పరామర్శించి 50 కిలోల బియ్యం, రూ.2వేలు అందించారు.

కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-నల్లబెల్లి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ నానబోయిన రాజారం అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మహిళాసమైక్య కార్యాలయంలో నిర్వహించిన కంటి వెలుగు సన్నాహక సమావేశంలో మాట్లాడుతూ అంధత్వ రహిత తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని అవసరమైన వారికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి శస్త్రచికిత్సలు చేయిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు, వివోలు, మహిళా సంఘల సభ్యులు, గ్రామ కార్యద ర్శి ధర్మేందర్, వార్డు సభ్యులు పరికి నవీన్, ఇతర నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల అరెస్ట్ అప్రజాస్వామికం

నవతెలంగాణ-పర్వతగిరి

కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అర్ధరాత్రి పోలీసు బలగాలు కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్టుచేయడం ఈ ప్రభుత్వానికి సిగ్గుమాలిన చర్యగా భావిస్తున్నామ న్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని కాంగ్రెస్ పార్టీని అణచి వేయాలనే కక్షతో కేసీఆర్ చూస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ జెండా ఎగరడం ఖాయమన్నారు. తెల్లవారుజామున రెండు గంటల సమయంలో పోలీసులు వాహనంతో వచ్చి తనను బలవంతంగా స్టేషన్ తరలించగా పోలీసులు టిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభ ఉందని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అడ్డగిస్తారని రాష్ట్ర ప్రభుత్వం ముందుగానే పోలీసు శాఖను ఉత్తర్వులు ఇచ్చారని స్వయంగా పోలీసులు చెప్పారన్నారు. ఏదిఏమైనా రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని శ్రీనివాస్ నాయక్ అన్నారు.

అక్రమ అరెస్టులపై బొంపెల్లి దేవేందర్‌రావు ధ్వజం



జిల్లా కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్‌రావు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పెట్టుకునే సభలు, సమావేశాలకు,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుల ఇళ్లల్లో ఈ రాత్రి పోలీసులు జొరబడి వారిని స్టేషన్లకు తరలించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నామన్నారు. పోలీసుల వ్యవస్థను అడ్డం పెట్టుకుని మంత్రులు, ఎమ్మెల్యేల మెప్పు కోసం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మేము దూకుడు చర్యలకు ఎప్పుడు పాల్పడ లేదని గుర్తు చేశారు.ప్రజాస్వామిక వ్యవస్థలో ఇలాంటి దుర్మార్గపు చర్యలు చాలా దారుణమైనవని ఖండించారు. రాష్ట్రంలో రాక్షస పాలనకు ఇది ఒక నిద మ న్నారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి ఇలాంటి నీచ రాజకీయాలకు స్వస్తి పలకాలని, అక్రమ అరెస్టులను నిర్భంధాలను తీవ్రంగా ఖండిస్తూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి ఊరేగింపు వివాదం

ఊరేగింపు లేకుండానే ముగిసిన జాతర

నవతెలంగాణ-చెన్నారావుపేట

ప్రతి యేటా సంక్రాంతి పర్వదినం సందర్భంగా నిర్వహించే మండలంలోని లింగగిరి గ్రామంలో శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి జాతర ఉద్రిక్తతల మధ్య ముగిసింది. మొదటి రెండు రోజులు సజావుగా సాగిన జాతరలో మూడో రోజు అయిన దేవతా విగ్రహాల ఊరేగింపులో వివాదం నెలకొంది.కనుమ రోజు ప్రతి ఏటా ప్రత్యేకంగా రథంలో దేవతలను గ్రామంలో ఊరేగించి అనంతరం దేవాలయంలో తిరిగి ప్రతిష్టిస్తారు. కానీ ఈ సంవత్సరం జరిగిన జాతరలో చివరి రోజు అయిన ఊరేగింపు రథంలోకి విగ్రహాలను ఎవరు తీసుకెళ్లాలనే విషయంలో ప్రజాప్రతినిధులకు మధ్య రగడ జరగడంతో మధ్యే మార్గంగా ఒక పోలీసు అధికారి,సర్పంచ్ విగ్రహాలను గుడి చుట్టూ ప్రదక్షిణలు చేసి రథంలోకి తీసుకొస్తుండగా గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఇలాచేస్తే బాగుండదని అనాలోచితంగా మాట్లాడిన మాటలు గొడవకు దారితీశాయి.అంతేకాకుండా ఆ వ్యక్తి మరికొందరు వ్యక్తులు కలిసి ఇష్టానుసారంగా దుర్భశాలాడుతూ మీ అంతు చూస్తామని బెదిరింపులకు గురి చేశారని గ్రామ సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో గ్రామాభివద్ధి దాత,ఆలయ నిర్మాణదాత దొడ్డా మోహనరావుఆదేశాల ప్రకారం ఆయన చెప్పినట్లే జాతర నిర్వహించేవారు. కొన్నినెలల క్రితం ఆయనకు జరిగిన కీలక పరిణామాల నేపథ్యంలో ఈసారి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో జాతర నిర్వహించాలని నిర్ణయించుకోగా మొదటి రెండు రోజులు సజావుగా సాగిన జాతరలో చివరి ఘట్టం అయిన దేవతల ఊరేగింపు సందర్భంగా చెలరేగిన వివాదం చిలికి చిలికి గాలి వానలా మారి అనేక ఉద్రిక్తతలకు దారితీసింది. కాగా బుధవారం జాతర హుండీల లెక్కింపు కార్యక్రమం ఉన్నందున గ్రామసర్పంచ్,ఉప సర్పంచ్, గ్రామ పెద్దలు,నిర్వహణ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు,యువకులు సమావేశమైనారు.స్థానిక పంచాయతీ కార్యదర్శి లెక్కింపు కార్యక్రమం మొదలుపెట్టకముందే ఊరేగింపు జరగకపోవడానికి గల కారణాలను చెప్పాలని గ్రామ ప్రజలు పాలకవర్గాన్ని నిలదీయడంతో సర్పంచ్ జరిగిన తతంగం అంతా చెప్పారు. అనంతరం ఉప సర్పంచ్,మరికొందరు గొడవకు దారితీసిన కారణాలు చెబుతుండగా ఒకరిపై మరొకరు మాటల దాడికి దిగారు. దాదాపు 3 గంటలు ఇదేపోరు కొనసాగింది.గతంలో మూడు విగ్రహాలు ఉంటే ఈసారి రెండు విగ్రహాలనే ఊరేగించాలని ఆలయ పూజారికి చెప్పిందేవరని,ఇలా చెప్పిన వారే గొడవకు కారణమైనారని, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివద్ధి చేయడానికి కషి చేసిన మోహనరావును వెన్నుపోటు పొడిచిన వారే నీతులు చెబుతున్నారని గ్రామస్తులు ఆగ్రహంగా ప్రశ్నలవర్షం కురిపించారు.మోహనరావు జాతర నిర్వహణ చేసినప్పుడు కూడా గ్రామ సర్పంచ్ తో చర్చించి జాతర జరిపేవారని గ్రామస్తులు గుర్తు చేశారు.ఇద్దరి మధ్య ఉన్న వ్యక్తిగత కక్షలను జాతరకు ముడిపెట్టి చివరికి దేవతామూర్తుల విగ్రహాలను ఊరేగించకుండా చేశారని ఇది గ్రామస్తులుగా జీర్ణించుకోలేకపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనేక తర్జనభర్జనల నడుమ చివరికి జాతర నిర్వహణ బాధ్యత గ్రామ సర్పంచ్ కే అప్పగించాలని,ఏ పార్టీ వారు సర్పంచులు అయిన గ్రామ ప్రథమ పౌరుడికే జాతర బాధ్యతలు అప్పగించాలని తీర్మానం చేసినట్లు తెలుస్తోంది.అంతేకాకుండా గ్రామ ప్రజల ఆగ్రహానికి కారణమైన దేవతలను ఊరేగింపు జరుగకుండా గొడవకు కారణమైన వ్యక్తులు క్షమాపణ చెప్పాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.గ్రామాన్ని అభివద్ధి చేయడానికి తన స్వంత డబ్బులతో నిత్యం పేద ప్రజలను ఆదుకున్న దొడ్డా మోహనరావు ను గ్రామానికి రాకుండా ఆయన మనసును గాయపరిచిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని పోలీసులకుఫిర్యాదు చేయాలని పలువురు గ్రామస్తులు పాలకవర్గ పెద్దలకు సూచించారు.పోలీసు అధికారులు కూడా చివరిరోజు వివాదం జరుగుతున్న సమయంలో గొడవకు కారణమైన వారిని వదిలేయకుండా ఉండాల్సిందనిఎప్పుడు దేవతల ఊరేగింపు జరగకుండా లేదని ఇలా జరగడం బాధాకరమని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు.ఏది ఏమైనా నాయకుల మధ్య వ్యక్తిగత కక్షలు ఉంటే బయట చూసుకోవాలని,భక్తులకు ఇలవేల్పు అయిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి జాతరలో ఇంకోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని ప్రజలు అన్నారు.

జాతర ఆదాయం

గొడవ సద్దుమణిగిన అనంతరం గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్,వార్డు సభ్యులు,ప్రజల సమక్షంలో పంచాయతీ కార్యదర్శి అశోక్ హుండీలను తెరిచారు.లెక్కింపు అనంతరం జాతర ఆదాయం వచ్చినట్లు కార్యదర్శి తెలిపారు.

కంటి వెలుగును పకడ్బంధీగా నిర్వహించాలి

అదనపు కలెక్టర్ ప్రఫూల్ దేశాయ్

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న రెండో విడత కంటి వెలుగు పరీక్షా కేంద్రాన్ని బుధవారం మండల కేంద్రంలోని జీపీ కార్యాలయం అదనపు కలెక్టర్ ప్రఫూల్ దేశాయ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అలాగే ఆర్డీఓ క్రిష్ణవేణి మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి పరీక్షలకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని సూచించారు. మెరుగైన కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలను అందించాలని కోరారు. 18 సంవత్సరాలు నిండిన వారికి పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. రోజుకు 150 మందికి పరీక్షలు నిర్వహించాలని కోరారు. కంటి వెలుగును విజయవంతం చేసేందుకు వైద్యులు, వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు కృషి చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా ఉప వైద్యాధికారి ఆర్. సుధీర్ కుమార్, తహశీల్దార్ పూల్ సింగ్, ఆర్ఐ లు





అర్జున్, వైద్యులు సంధ్య, ప్రణీత, సుప్రజ, ఎంపివో సుధీర్, పంచాయితీ కార్యదర్శి సత్యం, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును ప్రారంభించనున్న మంత్రి ఎర్రబెల్లి

పాలకుర్తి : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో విజయవంతం చేయాలని రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ వీరమనేని యాకాంతరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో గల గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అధికారులు, ప్రజాప్రతినిధుల సమావేశంలో ఏపీడి నూరొద్దీన్, ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్, ఎస్సై తాళ్ల శ్రీకాంత్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నేడు పాలకుర్తి గ్రామపంచాయతీలో ప్రారంభించనున్నారని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసినప్పుడే కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం అవుతుందని తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకునే విధంగా అధికారులు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎడవల్లి పురుషోత్తం, ఎంపిఓ రవికుమార్,ఎపిఎం రాచకొండ రమణాచారి, పంచాయితీ కార్యదర్శి వెంకటాచారి,వార్డు సభ్యులు, మామిళ్ళ లక్ష్మణ్, గాదపాక ఎల్లయ్య, ఏఎన్ఎం మంజుల రాణి, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ఐకెపి సీసీ అనురాధ, సీఏలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ గురుకుల పాఠశాలలు అసౌకర్యాలకు నిలయాలు

ఎంసీబీపిఐయు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న

నవతెలంగాణ-గూడూరు

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో మౌలిక వసతులు కరువై విద్యార్థులు నాన్న ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే శాశ్వత భవనాలు నిర్మించి వసతులు కల్పించాలని ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం గూడూరు మండల కేంద్రంలో మండల కమిటీ సమావేశం ఈసం రామయ్య అధ్యక్షతన జరిగింది. ఇటీవల మరణించిన చెన్నారావుపేట మాజీ సమితి అధ్యక్షులు అర్పనపల్లి రాజేశ్వర రావు, నల్గొండ జిల్లా నకరికల్లు ప్రాంతానికి చెందిన అమరజీవి భీమ్ రెడ్డి నరసింహారెడ్డి సహచరుడు పనికిరా లింగయ్య అనారోగ్య కారణాల మృతి చెందడంతో వారి మృతికి ఒండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం సమావేశంలో ఎంసిబిఐయు పార్టీ మహబూబాద్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కంచ వెంకన్న మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాలలో ఉండడం వలన విద్యార్థులు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రభుత్వ భూములు వేలాది ఎకరాలు ఉన్నప్పటికీ అట్టి భూములలో పక్కా భవనాలు నిర్మించకుండా కార్పొరేట్ శక్తులకు తక్కువ ధరకు అప్పనంగా కట్టబెడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అనుకూలంగా పని చేస్తుందని, రాష్ట్ర



ప్రభుత్వ విధానాలపై మండిపడ్డారు. ప్రభుత్వ గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు సొంతభవనాలు నిర్మించి విద్యార్థులకు, ప్రజలకు అందుబాటులో ఉండ విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ఇంటి స్థలాలు, డబుల్ బెడ్ రూమ్‌లు, నీరు పేద ప్రజలను గుర్తించి పార్టీలకతీతంగా తక్షణమే ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు చొప్పున మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా పోరాటాలకు ప్రజలను సమాయాత్తం చేయాలని ఎంసిపిఐయు గూడూరు మండల కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్, గూడూరు మండల కార్యదర్శి బందెల వీరస్వామి, సీనియర్ నాయకులు గుండ గాని సత్తయ్య, కటకం బుచ్చిరామయ్య, అనుమాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పట్ల మధు

నవతెలంగాణ-కురవి

అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లి దండ్రులను ఇబ్బందులు గురి చేస్తున్న కురవి మండలంలోని ప్రయివేటు పాఠశాలలపైన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు పట్ల మధు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డిఇఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి విద్య, మౌలిక సౌకర్యాలు లేని పాఠశాలలు కూడా



ఇష్టారాజ్యంగా నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, స్థానిక మండల విద్యాధికారి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లినా ప్రయివేటు పాఠశాల యాజమాన్యాలకు వత్తాసు పలుకుతున్నారని, కొన్ని ప్రైవేట్ పాఠశాలలు గుర్తింపు లేకున్నా ఉన్న తాధికారుల అండదండాలతో నడిపిస్తున్నారని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న ప్రయివేటు పాఠశాలలపైన చర్యలు తీసుకోవాలని, కురవి మండల విద్యాధికారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ డిఇఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి సూపరింటెండెంట్ సురేష్‌కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు గుగులోత్ సూర్య ప్రకాశ్,గందసిరి జ్యోతి బసు,కురవి మండల అధ్యక్ష, కార్యదర్శులు వీరెందర్, మురళి, మహేష్, నవీన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



యూనియన్ బ్యాంకు మేనేజర్‌కు సన్మానం

నవతెలంగాణ-గూడూరు

ఏజెన్సీ ప్రాంతాలలో ప్రధాని నరేంద్ర మోడీ ఆశించిన విధంగా పేద ప్రజలకు సేవలందిస్తున్న యూనియన్ బ్యాంక్ మేనేజర్ బన్సీలాల్‌ను బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జాటోతు హుస్సేన్ నాయక్ బుధవారం యూనియన్ బ్యాంకులో శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ. ఏజెన్సీ ప్రాంతంలో భారత ప్రభుత్వ ప్రధాని నరేంద్ర మోడీ ఆశించిన విధంగా పేద ప్రజల వద్దకు బ్యాంకు సేవలు మరింత అందించాలని సూచించారు. ఆ దిశగా గూడూరు బ్యాంక్ బ్రాంచి మేనేజర్, సిబ్బంది మారుమూల ఏజెన్సీ గ్రామాల్లో కూడా సేవలందించడం హర్షించదగ్గ విషయం అన్నారు. మండల కేంద్రంలోని ఉపాధి అవకాశం కోసం ప్రధానమంత్రి ముద్ర యోజనతో పాటు అనేక రకాల బ్యాంకు లోన్లను అందిస్తూ చాలా మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెంచుతున్న సందర్భంగా గూడూరు మండల బిజెపి పార్టీ తరపున శుభాకాంక్షలు తెలియజేస్తూ సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు వాంకుడోత్ మోతిలాల్ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మేరెడ్డి సురేందర్, గూగులోత్ రాంబాబు నాయక్, బోడ వెంకన్న, సీతారాం నాయక్, మోదీ నాయక్, వెంకన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బండి సాయి భగీరథ్‌ను కఠినంగా శిక్షించాలి: ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-జనగామ

మహీంద్రా యూనివర్శిటీలో ఫ్రెషర్ విద్యార్ధిని ర్యాగింగ్ చేసి బూతులు, భౌతికంగా దాడి చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ కుమారుడు సాయి భగీరథ,అతని మిత్రులను కఠినంగా శిక్షించాలని, తక్షణమే అరెస్ట్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దడిగ సందీప్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అహంకారంతో సాటి విద్యార్థి అని చూడకుండా, క్యాంపస్‌లో స్నేహ భావంతో ఉండకుండా బెదిరించి, చంపుతా అంటూ బెదిరింపులకు గురి చేయడం ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ర్యాగింగ్ నిషేధిత చట్టాలను అమలు చేసి బండి చిరంజీవి కుమారుని వెంటనే పోలీసులు అదుపులో తీసుకొని చట్టరీత్య శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్ల గ్రామానికి చెందిన ఎండీ జానీ బుధవారం మరణించారు. వారి మృత దేహం వద్ద నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జనగాం జిల్లా ఎంపీపీల ఫోరమ్ అధ్యక్షులు చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.





హత్ సే హత్ జోడో యాత్రను

విజయవంతం చేద్దాం

ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సతీష్

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 26 నుంచి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేపట్టే హత్‌సే హత్ జోడో పాదయాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు కొలిపాక సతీష్ కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో ముఖ్యనాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధినేత రాహుల్ చేపట్టిన భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో జిల్లాలోని అన్ని గ్రామాలు, వార్డుల్లో హత్‌సే హత్ జోడో పాదయాత్ర, గ్రామ గ్రామాన జెండా పండగ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పాదయాత్రలో కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు పార్టీ అనుబంధ సంస్థల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు. యాత్రలో ఇంటింటికీ వెళ్లి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కాంగ్రెస్ హయాంలో అన్నీ వర్గాలకు జరిగిన లబ్ధి గురించి వివరిస్తూ, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు ప్రజల మద్దతు కూడగట్టాలన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ముఖ్య ఉద్దేశ్యాన్ని వివరించి, రాష్ట్రంలో ధరణి పోర్టల్ ద్వారా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి సాధనకై కాంగ్రెస్ నాయకులు సన్నద్ధం కావాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కత్తుల కట్టయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఏలీయా, నాయకులు మేకల మల్లేష్, నాగ బండి సంతోష్, గోనెల ఎల్లయ్య, సంపత్ రెడ్డి, కొరుకొప్పుల మధు, సుమన్ నాయక్, జంపాల శ్రీనివాస్, మహేష్ రెడ్డి, నవీన్ రెడ్డి, ఉపేందర్, ధోనీ, నీల రాకేష్, రమేశ్ రెడ్డి, కుమార్, రాజు, సురేష్, శ్రీనివాస్, తదతరులు పాల్గొన్నారు.

పెరిగిన ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెంచాలి

నవతెలంగాణ-గార్ల

పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా సుతారి కూలీ రేట్లు పెంచాలని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గత సంవత్సరం ఒప్పంద చేసుకున్న కూలీ రేట్లను అమలు చేయాలని బిల్డింగ్ వర్కర్స్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ యూనియన్ (సిఐటియు) అనుబంధం అధ్వర్యంలో బుధవారం సుతారి కూలీ అడ్డ వద్ద సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుతారి పనినే నమ్ముకుని జీవనం సాగిస్తున్న కూలీలు పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో ఒక్క పక్క, పనులు సక్రమంగా తొరక్క మరో పక్క ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా సుతారి మేస్త్రిలకు 900 రూపాయలు, కూలీలకు 650 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు మల్లేశం, బిక్కున్, నాగరాజు, బుచ్చయ్య, పాష, సంపత్, మదర్ సాబ్, ఉపేందర్, మమతా తదితరులు ఉన్నారు.



మున్సిపల్ సానిటేషన్ ఎస్ఐని సస్పెండ్ చేయాలి

సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్

నవతెలంగాణ-జనగామ

జనగామ డబల్ బెడ్ రూమ్ ఏసి రెడ్డినగర్ ఐదో వార్డులో ఉన్నటువంటి పారిశుద్ధ్య సమస్యలను పట్టించుకోని జనగామ మున్సిపల్ సంటేషన్ ఎస్సైని సస్పెండ్ చేయాలని సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూమ్ కాలనీని బుధవారం సిపిఎం బృందం సందర్శన చేసి వారు మాట్లాడారు. సంవత్సరం గడుస్తున్ని కానీ ఇక్కడికి శానిటేషన్ సిబ్బంది కేవలం నాలుగు సార్లు పండుగల సందర్భంగా మాత్రమే వచ్చారు. డబల్ బెడ్ రూమ్ కాలనీవాసులు ఇంటి పన్ను కడుతున్నారు. మోరీలు తీయడం లేదు. ఎక్కడ చెత్త అక్కడ పేరుకుపోయి దోమలు విపరీతంగా ఉన్నాయి. డబల్ బెడ్ రూమ్ చివరికి ఉండేసరికి అనేకమైనటువంటి దోమలు పురుగులు వస్తున్నాయి. అనేక సందర్భాలలో మున్సిపల్ జవాన్‌కు చెప్పినా పట్టించుకోలేదు మున్సిపల్ సాటేషన్ ఎస్సైకి చెప్పిన ఒక్కసారి కూడా కాలనీలో సందర్శన కూడా చేయలేదు. జనగాం పట్టణంలో ఉన్నటువంటి 30 వార్డులలో ఐదో వార్డును కేవలం చిన్న చూపు చూడడం ఎందుకు..? అని మున్సిపల్ సానిటేషన్ ఎస్ఐని ప్రశ్నించారు. ఇప్పటికైనా బ్లాక్ లల్లో ఉన్నటువంటి మోరీలను తీయాలి లేకపోతే సోమవారం రోజు మున్సిపల్ కార్యాలయం ఏసి రెడ్డి కాలనీవాసులు ముట్టడి చేస్తారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనగాం పట్టణ కమిటీ సభ్యులు పందిళ్ళ కళ్యాణి, పల్లెర్ల లలిత, బూడిది అంజమ్మ శాఖ కార్యదర్శిలు చీర రజిత, కొండ వర లక్ష్మి, నాయకులు పశులాది ఎల్లమ్మ పల్లెర్ల శంకర్, ఎండి మైవెల్లి, గుండె మల్లేష్, గజ్వేల్లి మానస, కంతి అంజయ్య, చనిగేచర్ల శిరీష తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

నవతెలంగాణ-లింగాలఘనపురం



ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి అన్నారు. బుధవారంమండల కేంద్రంలోని దీప్తి ఫంక్షన్ హాల్లో మండలంలోని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, నూతన మండల అధ్యక్షుని ఎంపిక ప్రక్రియలో భాగంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బిట్ల బాబు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొల్లూరి శివకుమార్ ఆధ్వర్యంలో జరిగిన సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌరవ పోరెడ్డి మల్లారెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల వరకు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరు తోడ్పడాలని, లింగాల ఘనపురం మండల ప్రజలకి ఏ కష్టం వచ్చినా కంటికి రెప్పలగ కాపాడుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు నాయకులు, మండల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మండల నాయకులు, గ్రామశాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

60 బస్తాల నల్ల బెల్లం స్వాధీనం-రెండు వాహనాలు సీజ్

పలువురుపై కేసు నమోదు : ఎక్సైజ్ సీఐ బిక్షపతి



నవతెలంగాణ-గూడూరు

బొలెరో వాహనంలో 60 బస్తాల నల్ల బెల్లం, టీవీఎస్ స్కూటీలో నల్ల బెల్లం, సారాయి తరలిస్తున్న క్రమంలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలలో భాగంగా కేసముద్రం మండలం అమీనాపురం వద్ద బుధవారం పట్టుకోవడం జరిగిందని గూడూరు ఎక్సైజ్ సీఐ ఎన్.బిక్షపతి తెలిపారు. వరంగల్ డిప్యూటీ కమిషనర్ శ్రీ అంజన్ రావు ఆదేశాల మేరకు మహబూబాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి.కిరణ్ ఆదేశాల మేరకు కేసముద్రం మండలం అమీనాపూర్ శివారులలో రూటు వాచ్ నిర్వహించగా ఒక బొలెరో వాహనం, ఒక టీవీఎస్ స్కూటీలలో నల్లబెలం, నాటు సారాయి తరలిస్తుండగా స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ దాడులలో 60 బస్తాల నల్లబెల్లం, రెండు బస్తాల పట్టిక , 30 లీటర్ల నాటు సారాయి స్వాధీనం చేసుకుని సుమారు 300 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ దాడులలో బొలెరో వాహనం, స్కూటీను స్వాధీనం చేసుకొని గిర్ని తండాకు చెందిన బానోతు కృష్ణ, బొలెరో డ్రైవర్ చౌడప్పలపై, బెల్లం సప్లై చేసినటువంటి చిత్తూరుకు చెందిన నాగరాజు నాయుడు పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ దాడులలో గూడూరు ఎక్సైజ్ సీఐ ఎన్ బిక్షపతి, ఎస్సై జయశ్రీ, హెడ్ కానిస్టేబుల్ బుచ్చయ్య కానిస్టేబుళ్లు సుధాకర్, నరేష్, వెంకన్న యుగంధర్, దేవేందర్లు పాల్గొన్నారు

అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించిన-డాక్టర్ మురళీ నాయక్



నవతెలంగాణ-మహబూబాబాద్

ఖమ్మంలో జరగనున్న బీఆర్ఎస్ సభను అడుకుంటారని భయ్యంతో ముందస్తుగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయించడం దుర్మార్గ చర్య అని మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మురళి నాయక్ అన్నారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అరెస్ట్‌ల పట్ల ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అరాచక పాలనను ప్రజలు గమనిస్తున్నారని, ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. పోలీసుల అక్రమ అరెస్టులు మేధావులు విద్యావంతులు ఖండించాలని అన్నారు. ఎక్కడో ఖమ్మంలో బహిరంగ సభ జరుగుతే మానుకోట జిల్లాలో నాయకుల అరెస్టు చేయడం శోచనీయమన్నారు. అరెస్ట్ అయిన వారిలో డీసీసీ ఉపాధ్యక్షులు నిరుటి లక్ష్మీనారాయణ, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రసాద్ నాయక్, మహబూబాబాద్ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు, గంధసిరి శ్రవణ్, భాస్కర్, కేకేసీ అధ్యక్షులు సల్వాది దిలీప్, బీఆర్వో నిరుటి సురేష్, కాంగ్రెస్ నాయకులు భూక్య శ్రీను, అశోక్ తదితరులు ఉన్నారు.

బీజేపీ నాయకుల అక్రమ అరెస్టులు సరికాదు

జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు

నవతెలంగాణ-పెద్దవంగర

సీఎం కేసీఆర్ ఖమ్మం బహిరంగ సభ నేపథ్యంలో బీజేపీ నాయకుల అక్రమ అరెస్టులు సరికాదని ఆ పార్టీ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్ అన్నారు. బుధవారం బీజేపి మండల నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి, పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచికత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా రాములు గౌడ్ మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో రోజు రోజుకు అక్రమ అరెస్టులు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలంతా గమనిస్తున్నారని,రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు. రాష్ట్రంలో నియంత పాలనకు చరమగీతం పాడాలన్నారు. అరెస్ట్ అయిన వారిలో మండల అధ్యక్షుడు బొమ్మం బోయిన సుధాకర్, జిల్లా నాయకులు తలారి సోమయ్య, సాయిని రవి, జలగం ఆనంద్ తదితరులు ఉన్నారు.





కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

డీసీసీ అధ్యక్షుడు భరత్ చందర్ రెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు క్షేత్రస్థాయిలో సైనికుల్లా పని చేయాలని మహబూబాబాద్ డీసీసీ అధ్యక్షుడు భరత్ చందర్ రెడ్డి అన్నారు. పెద్దవంగర మండలం రామచంద్ర తండాకు చెందిన బీఆర్ఎస్ నాయకులు జటోత్ బాలాజీ నాయక్, జాటోతు రమేష్, జాటోత్ సోములు, వీరన్న బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం లక్ష్యంగా కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలన్నారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీకి పూర్వవైభవం లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాగా మండలంలోని పోచంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కనుకుంట్ల నరేష్‌ను పార్టీ నుండి సస్పెండ్ చేశారు. దీనిపై జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల కుమారస్వామి స్పందిస్తూ నరేష్‌ను సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, జాగ్గానాయక్, ముత్యాల పూర్ణచందర్, ముక్తార్ పాషా, వేణు, సీతారాం నాయక్, హరికృష్ణ, దాసరి శ్రీనివాస్, అనపురం శ్రీనివాస్, కరుణాకర్, సైదులు, సోమన్న పాల్గొన్నారు.

మత్స్య కార్మికులు ఆర్థికంగా బలోపేతం కావాలి



నవతెలంగాణ-జనగామ

మత్స్య కార్మికులు ఆర్థికంగా బలోపేతం కావాలని కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి అన్నారు. బుధవారం జనగామ జిల్లా కేంద్రం ఆదిత్య హాస్పిటల్ ఆవరణంలో తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం జనగామ జిల్లా 2023 క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగెల రమేష్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి, మత్స్యశాఖ ఫీల్డ్ ఆఫీసర్ సి హెచ్.పూర్ణ, తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల సదానందం గార్లు హాజరైనారు. ఈ సందర్భంగా కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి మాట్లాడుతూ మత్స్యకారులంతా ఐక్యతతో ముందు కెళ్లాలని కోరారు మత్స్యకారులు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా అన్ని రంగాలలో ఎదగాలని వారు అన్నారు. దేశంలోనే మత్స్య సంపద చాలా పెద్దదని దేశ జిడిపిలో ఒక శాతంగా ఉన్నదని అన్నారు. అలాంటి మత్స్య సంపద పైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకమైన పాలసీ తీసుకురావాలని మత్స్య సంపదను విస్తృతపరిచి మత్స్యకారులకు ఉపాధి కల్పించాలని అన్నారు. మండల జిల్లా డివిజన్ కేంద్రాలలో అధునాతనమైన చేపల మార్కెట్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు మల్లన్నగండి రిజర్వాయర్ అధ్యక్షుడు వడపల్లి రాజు, సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోనెల వెంకన్న మరిగెడి మత్స్య సొసైటీ అధ్యక్షుడు కూరాకుల శ్రీను, నాయిని రామస్వామి, ఎల్లంల మత్స్య సొసైటీ అధ్యక్షుడు మచ్చ రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు సహాయ కార్యదర్శులు చింతల శ్రీను, దండు కుమార్, జిల్లా కమిటీ సభ్యులు బండి సంజీవులు, చెక్కరాజు తదితరులు పాల్గొన్నారు.

మండల అధ్యక్షుడు ఎన్నికకు సన్నాహక సమావేశం



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రంలోని దీప్తి ఫంక్షన్ హాల్లో మండలంలోని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నూతన మండల అధ్యక్షుని ఎంపిక ప్రక్రియలో భాగంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొల్లూరి నర్సింహులు(శివకుమార్) ఆధ్వర్యంలో బుధవారం సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. మండల పార్టీ అధ్యక్షుడు పదవికి ఆశవాహులు కొల్లూరి నర్సింహులు (శివకుమార్), కౌడ ఆంజనేయులు, సాధం విజయమనోహర్, కెమిడి భిక్షపతి, బూడిది సదానందం, కోండబోయిన రాజు, గుగ్గిళ నర్సయ్య రాగం నారాయణలు పోటీ పడుతున్నారు. కార్యకర్తలు సమన్వయంతో పని చేసిమండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతానికి సైనికునిలా పోరాటం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నేతలు సంజీవరెడ్డి, దారం అశోక్, బిట్ల బాబు, ఉపేందర్, ఏల మూర్తి, పోరెడ్డి మల్లారెడ్డి, దిలీప్ రెడ్డి, సంపత్, నాగరాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టును ఖండించండి

నవతెలంగాణ-బయ్యారం



ఖమ్మంలో బీఆర్ఎస్ బహిరంగ సభ సందర్భంగా ముందస్తుగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాగం లోకేష్‌ని అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు సిపిఐ మండల కార్యదర్శి సారిక శ్రీను పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజ్ రీయంబర్స్‌మెంటు బకాయిలను విడుదల చేయాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని, రాంపురం పాకాలయేటి పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేసినందుకు అక్రమంగా నిర్బంధించడం సిగ్గు చేటని అన్నారు.

ఖమ్మం తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

ఉమ్మడి మండల పరిధిలోని బీఆర్ఎస్ శ్రేణులు బుధవారం ఖమ్మంలో నిర్వహించే బీఆర్ఎస్ బహిరంగ సభకు మాజీ తొలి ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఆదేశానుసారం మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ ఆధ్వర్యంలో జిల్లా స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ మారపాక రవితో ప్రజాప్రతినిధులు, నాయకులు ఆధ్వర్యంలో తరలివెళ్లారు. వీరితో పాటు పీఆర్ఓ మహేందర్ రెడ్డి, ఆఫీస్ ఇంచార్జీ ఆకుల కుమార్, ఎంపిపి బొమ్మిశెట్టి సరితా బాలరాజు, నియోజకవర్గ కో ఆర్డినేటర్, చిల్పూర్ దేవస్థాన ఛైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, మండల ఇంచార్జీ పోలేపల్లి రంజిత్ రెడ్డి, రంగు రమేష్, ఏఎంసి ఛైర్మన్ గుజ్జరి రాజు, చల్లా చందర్ రెడ్డి, ఎంపిటిసిలు ఇనుగాల రజితరాజిరెడ్డి, గుర్రం రాజు, బెల్లపు వెంకటస్వామి, పార్శి క్రిష్ణారావు, డైరెక్టర్లు తోట సత్యం, పెంతల రాజ్ కుమార్, రంగు హరీష్, మంతపురం ఎల్లాగౌడ్, ప్రసాద్ బాబు, ఆకారపు అశోక్, తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మం బహిరంగ సభకు భారీగా తరలిన బీఆర్ఎస్ శ్రేణులు









నవతెలంగాణ-గార్ల

బిఆంఎస్ పార్టీ ఆవిర్భావం సందర్భంగా ఖమ్మంలో జరిగిన సీఎం కేసీఆర్ బహిరంగ సభకు మండల టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు బుధవారం పలు వాహనాలలో భారీగా తరలి వెళ్ళారు. టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తరలి వెళ్తున్న వాహనాల భారీ ర్యాలీని స్థానిక నెహ్రూ సెంటర్‌లో అ పార్టీ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ బహిరంగ సభకు మండలానికి చెందిన ఇరవై పంచాయతీల నుండి టిఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్ళారు.

ఖమ్మం బహిరంగ సభకు తరలిన వారిలో కార్యదర్శి పి.రాధాకృష్ణ, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు అజ్మీర బస్సీలాల్, నూనావత్ జ్యోతి, భూక్య భారతీ, భూక్య మోతీలాల్, భూక్య రాంబాయి, మాళోత్ జ్యోతి, రత్నావత్ శంకర్, వట్టం జానకి రాణి, గంగావత్ రుక్మిణీ, భూక్య బుజ్జి, బి.ప్రవళ్లిక, బి.ఉష, శీలం శెట్టి రమేష్,బట్టునాగరాజు, యం.సుగుణాదేవి, ఎ.ఫరేంగన్, నాయకులు యం.శ్రీనివాస్, ఎన్.నరసింహ, బి.హరిలాల్, యం.శంకర్, బి.బాలు, హరికిషన్ తదితరులు ఉన్నారు.

పెద్దవంగర : ఖమ్మం బీఆర్ఎస్ బహిరంగ సభకు మండల వ్యాప్తంగా పార్టీ శ్రేణులు భారీ ఎత్తున తరలివెళ్లారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జనసమీకరణ చేశారు. గ్రామాల నుంచి మండల కేంద్రానికి చేరుకున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ర్యాలీలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా సమకూర్చిన వాహనాల్లో ఖమ్మం బహిరంగ సభకు తరలివెళ్లారు. సభకు వెళ్ళిన వారిలో మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్ కుమార్, శ్రీరామ్ సుధీర్, ముత్తినేని శ్రీనివాస్, దుంపల సమ్మయ్య, ఏదునూరి శ్రీనివాస్, లింగమూర్తి, చిలుక బిక్షపతి, ఎండీ రహీం ఉన్నారు.

పాలకుర్తి : బిఆర్ఎస్ ఆవిర్భావం అనంతరం బుధవారం ఖమ్మంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు పాలకుర్తి మండలం నుండి బిఆర్ఎస్ నాయకులు ఖమ్మంకు తరలి వెళ్లారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ జెండా ఊపి వాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బిఆర్ఎస్ ఆవిర్భావ బహిరంగ సభకు వాహనాలలో కార్యకర్తలతో కలసి తరలి వెళ్లామని తెలిపారు. ఖమ్మం బహిరంగ సభ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పుస్కూరి శ్రీనివాసరావు, ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్,పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి, దర్దేపల్లి గ్రామ సర్పంచ్ ఇమ్మడి ప్రకాష్, బిఆర్ఎస్ మండల సంయుక్త కార్యదర్శి దొంతమల్ల గణేష్, బర్రె వెంకన్న, ముత్తారం, బమ్మెర బిఆర్ఎస్ అధ్యక్షులు చింతకింది ఉపేందర్, బత్తిని గోపాల్ గౌడ్, ఉపసర్పంచ్ శివరాత్రి సుధాకర్, లాకావత్ వెంకట్ నాయక్ తరలివెళ్లారు.

లింగాలఘనపురం : ఖమ్మం వేదికగా జరగనున్న భారీ బహిరంగ సభకి బుధవారం స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గం ముఖ్య నాయకులతో కలిసి తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ఉప ముఖ్యమంత్రి, శాసన సభ్యులు తాటికొండ రాజయ్య మార్గ మధ్యలో తొర్రూరు టౌన్‌లో జెండా ఊపి వాహనాలను ప్రారంభించగా వారితో పాటుగా బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి తరళి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు తరలించారు.

ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు







నవతెలంగాణ-కొత్తగూడ

రాజకీయాల్లో మహిళలు, బడుగు బలహీన వర్గాల ప్రాతినిధ్యాన్ని పెంచేందుకు, అట్టడుగు వర్గాలకు సంక్షేమాన్ని అందించేందుకు, మహిళలకు ఆస్తి హక్కు, బీసీలకు రిజర్వేషన్లు, రెండు రూపాయలకే కిలో బియ్యం వంటి పథకాలతో సమసమాజ స్థాపనకు బాటలు వేసిన ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం మనందరం కృషి చేద్దాం అని తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు మాజీ మండల అధ్యక్షులు బానోత్ భద్రు నాయక్ అన్నారు. టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 27వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలో టిడిపి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానటుడిగా, ప్రజానాయకుడిగా ఒకే జీవితంలో రెండు చరిత్రలు సృష్టించిన యుగ పురుషుడు ఎన్టీఆర్ అని అన్నారు. ప్రజాహిత పాలనకు, సంక్షేమ పథకాలకు ఆద్యుడిగా, తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా, జాతీయ రాజకీయాలకు సరికొత్త దిశా నిర్దేశం చేసిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గట్టి సుధాకర్, బానోత్ లక్ష్మణ్ నాయక్, బంగారి సమ్మయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగించాలి : టీడీపీ మండల అధ్యక్షుడు బిక్షపతి

పెద్దవంగర : యుగపురుషుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగించాలని టీడీపీ మండల అధ్యక్షుడు బైన బిక్షపతి అన్నారు. బుధవారం ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బిక్షపతి మాట్లాడుతూ ప్రజలే దేవుళ్ళు, సమాజమే దేవాలయంగా భావించిన ఎన్టీఆర్ పేద ప్రజల అభ్యున్నతికి ఆనాడే ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశాడని కొనియాడారు. విశ్వ విఖ్యాత నటుడిగా, పరిపాలకుడిగా ఎన్టీఆర్ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. తెలుగువారి ఆత్మగౌరవం నిలబెట్టిన మహానుభావుడని, పేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యం అందించిన గొప్ప నాయకుడని ప్రశంసించారు. ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కషి చేయాలి అన్నారు. అనతి కాలంలోనే అధికారం చేపట్టి, చరిత్రలో నిలిచేలా పరిపాలన అందించిన గొప్ప నాయకుడన్నారు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షుడు శనిగరం యాకంబ్రం, మనోజ్ సాగర్, మైపాల్, కుమారస్వామి, సోమల్లు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దేవరప్పుల : మండలంలోని కోలుకొండ, సీతారాంపురం గ్రామంలోని అనాథ వృద్ధ శరణాలయంలో బుధవారం నందమూరి తారక రామారావు 27 వర్ధంతిని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షుడు దామెర వెంకటేశ్వర్లు పాల్గొని వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అ పార్టీ సీనియర్ నాయకుడు బోనగిరి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ తెలుగు ప్రజలకు చిరస్మరణీయుడు

పాలకుర్తి : టిడిపి వ్యవస్థాపకులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడుగా నిలిచాడని టిడిపి మండల అధ్యక్షుడు గజ్జలి (ల్యాబ్) వెంకటేశ్వర్లు అన్నారు. టిడిపి వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 27వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు . అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో గల రోగులకు పండ్లు, బ్రెడ్లు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పటేల్ పట్వారి వ్యవస్థనురద్దుచేసి, రెండు రూపాయలకే కిలో బియ్యం, చేనేత జనతా వస్త్రాలు పక్కా గృహ నిర్మాణాలు, పేదలకు ఉపయోగపడే అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ఎన్టీఆర్‌కు దక్కిందన్నారు. దేశ రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేకతను సంపాదించుకున్న ఎన్టీఆర్ ప్రజల ఆత్మ గౌరవాన్ని కాపాడాడన్నారు. టిడిపి హయాంలోనే బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా ప్రాధాన్యత కల్పించాలని తెలిపారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో తెలంగాణలో టిడిపి పటిష్టత కోసం నిరంతరం శ్రమించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గుగులోతు రమేష్ నాయక్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఘనపురం ఎల్లయ్య, విమల, తదితరులు పాల్గొన్నారు.





ఖమ్మం సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు













నవతెలంగాణ-హన్మకొండ

బీఆర్ఎస్ ఆవిర్భవించిన మొదటిసారి బుధవారం ఖమ్మంలో జరిగిన భారీ బహిరంగ సభకు హనుమకొండ జిల్లా నుండి బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. బుదవారం హన్మకొండ బాలసముద్రంలోని ఎమ్మెల్యేక్యాంప్ ఆఫీస్ నుండి పార్టీ అధ్యక్షులు పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయభాస్కర్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా టిఆర్ఎస్ శ్రేణులు పలు వాహనాల్లో భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా దాస్యం వాహన శ్రేణికి ముందు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, గ్రంథాలయ చైర్మన్ అజీజ్‌ఖాన్,కార్పొరేటర్‌మామిండ్లరాజులు పాల్గొన్నారు.

సుబేదారి : ఖమ్మం సభ కు 31వడివిజన్ నేతలు బయలుదేరి వెళ్లారు. బుధవారం బిఆర్ఎస్ నిర్వహిస్తున్న తొలి బహిరంగ సభ ఛలో ఖమ్మంలో నిర్వహించడంతో సభకు ప్రభుత్వ చీఫ్‌విప్ ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ ఆదేశాల మేరకు వరంగల్ మహా నగర పాలక సంస్థ 31వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

పర్వతగిరి : ఖమ్మం జిల్లాలో జరిగిన బిఆర్ఎస్ ఆవిర్భావ సభ విజయవంతం చేయడానికి కషి చేసిన సందర్భంగా ఎమ్మెల్యే అరూరి రమేష్ బుధవారం పర్వతగిరి మండల నాయకులు ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గ ఎర్రుపాలెం మండల ఇంఛార్జీలు ఎనుమాముల మార్కెట్ డైరెక్టర్ పట్టాపురం ఏకాంతం, మండలఅధ్యక్షుడు రంగు కుమార్, మండల యూత్ అధ్యక్షుడు గూడ నరేందర్ వర్మ,సోషల్ మీడియా ఇంచార్జ్ బొట్ల మధును ఎమ్మెల్యే అభినందించారు.

పరకాల : దేశవ్యాప్తంగా జరిగే భారత రాష్ట్రీయ సమితి సభకు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నాయకత్వంలో బుధవారం పరకాల టిఆర్ఎస్ నేతలు బయలుదేరడంతో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జెండాఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే సాధారణ ఎన్నికల్లో బిఆర్ఎస్ కేసీఆర్ నాయకత్వంలో అఖండ విజయం సాధిస్తుందని అన్నారు. దేశంలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి ఆకాంక్షను దేశ ప్రజలు హర్షిస్తూ దేశ ప్రధాని గా కెసిఆర్‌ను చూడడం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేగురు జయపాల్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ సారంగపాణి, టిఆర్ఎస్ సమన్వయ నాయకులు సోద రామకృష్ణ, పట్టణ అధ్యక్షులు మడికొండ శీను, కౌన్సిలర్లు,నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : ఖమ్మం జిల్లాలో జరుగుతున్న భారత్ రాష్ట్ర సమితి ఆవిర్భావ బహిరంగ సభకు బుధవారం ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డితో పాటు మండల నాయకులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి ఆదేశానుసారం బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, పరకాల ఏఎంసి మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస్‌రెడ్డి,సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు బహిరంగ సభకు తరలి వెళ్లారు.

నల్లబెల్లి : భారతీయ రాష్ట్ర సమితి భారీ బహిరంగ సభ ఖమ్మం జిల్లాలో బుధవారం తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్వహించగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు నల్లబెల్లి మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, క్లస్టర్ బాధ్యులు, ముఖ్య నాయకులు, ఇతర గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, పార్టీ కార్యకర్తలు, నినాదాలు చేస్తూ ఖమ్మం మహాసభకు బయలుదేరారు.

ఆత్మకూర్ : ఖమ్మంలో జరిగే బిఆర్ఎస్ ఆవిర్భా బహిరంగ సభకు పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం బిఆర్ఎస్ జిల్లా నాయకులు దుంపలపల్లి బుచ్చిరెడ్డి గారి ఆధ్వర్యంలో బుధవారం ఆత్మకూరు మండలంకి చెందిన బిఆర్ఎస్ నాయకులు కటాక్షపూర్ సర్పంచ్ మచ్చిక యాదగిరి గౌడ్,గ్రామ పార్టీ అధ్యక్షులు శిరంసెట్టి సుమన్,యాకూబ్,నాయకులు మార్క రజినీకర్ గౌడ్, బాలకృష్ణ, కాకాని శ్రీధర్, కుడుతాల రమేష్, హుసేన్, బాబు, రవి, నరేష్, సర్దార్, నాగరాజు తదితర నాయకులు వెళ్లారు.

ఎన్‌టీఆర్‌కు భారతరత్న ప్రకటించాలి













నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రజాసంక్షేమ కార్యక్రమాలకు అంకురార్పణ చేసి ప్రజల గుండెల్లో జననాయకుడిగా చిరస్థాయిగా నిలిచిపోయిన వారిలో ఆధ్యుడు ఎన్టీఆర్ అని తెలుగుదేశం పార్టీ నేతలు కొనియాడారు. బుధవారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ ఎండి.రహీం ఆధ్వర్యంలో హన్మకొండ పోలీస్ హెడ్‌క్వార్టర్ ఎదురుగా గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎండి. రహీమ్ మాట్లాడుతూ ప్రజల కష్టాలు చూసి ప్రజా సేవ చేయాలని కోరికతో తన సినిజీవితాన్ని వదిలి రాజకీయాల్లోకి ఎన్టీఆర్ వచ్చారని తెలుగువారి ఆత్మగౌరవం నినాదంతో టీడీపీని స్థాపించి తెలుగువారి ఖ్యాతిని ఢిల్లీ పెద్దలకు తెలిసి వచ్చేలా చేశారన్నారు. పటేల్‌పట్వారీ వ్యవస్థను రద్దు చేసి తెలంగాణాలో నిజమైన స్వాతంత్ర్యాన్ని అందించిన మహా నేత ఎన్టీఆర్ తరతరాలు గుర్తుండి పోతారని అటువంటి మహానేతకు భారతరత్న ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా స్వర్గీయ ఎన్టీఆర్ కు కేంద్రం భారతరత్న ఇచ్చి గౌరవించాలని ఎన్టీఆర్‌వర్ధంతి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని రహీమ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి హనుమకొండ సాంబయ్య, రాష్ట్ర కార్యదర్శి బాబా ఖాదర్ అలీ, గొల్లపల్లి ఈశ్వర చారి, జయశంకర్, మనోహర్, రవీందర్ గుప్తా, పిట్టల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : మండల ఇంచార్జి యండి.నసూర్ ఆధ్వర్యంలో, స్థానిక మండల కేంద్రంలో సర్గీయ నందమూరి తారకరామారావు 27 వర్ధంతి ఘనంగా జరుపుకోవడం జరిగింది తారకరామారావు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించడం జరిగింది. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్ల పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా టీటీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సోరుపాక రాజు, రాష్ట్ర పరశీలకులు జెజె స్వామి, బిసి సెల్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు తోకల శ్రీనివాస్, కడారి సుధాకర్, కోరే అర్జున్, గోడిశాల కుమార్, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీకి పూర్వవైభవం తెస్తాం : గన్నోజు శ్రీనివాసచారి

సంగెం : మార్చి రెండో వారంలో వస్తున్నా మీకోసం - గడపగడపకు గన్నోజు అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్నోజు శ్రీనివాసచారి అన్నారు. మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు, 27వ వర్ధంతి వేడుకలు మండలంలోని తీగరాజుపల్లి గ్రామంలో బుధవారం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ బీసీ,ఎస్సీ,ఎస్టీ బలహీన వర్గాల ప్రజలకు ప్రభుత్వ ఫలాలు అందేలా ప్రభుత్వాన్ని నెలకొల్పి వారి కష్టాలను తీర్చాడన్నారు. పరకాల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేస్తానని తెలిపారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దు తెలుగుదేశం పార్టీ కి తెలంగాణలో తిరిగి పూర్వ వైభవం తేవడానికి ప్రతి ఒక్క కార్యకర్త ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తీగరాజుపల్లి గ్రామ నాయకులు రంగు రామస్వామి గౌడ్, పార్లమెంట్ అధికార ప్రతినిధి గంగబోయిన రవీందర్,పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి చిదిరాల రామన్న, కుంటపల్లి గ్రామ అధ్యక్షులు శాతరాజు బిక్షపతి, పరకాల మండల పార్టీ అధ్యక్షులు లక్కాం ప్రకాష్, ప్రధాన కార్యదర్శి సాంబరెడ్డి,పార్లమెంట్ నాయకులు కేదాశి స్వామి, నీలం పరశురాములు, గూడ సంపత్ రెడ్డి, రాజమౌళి,యూత్‌నాయకులు బందెలశివ,సుంకరిదిలీప్, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

భీమదేవరపల్లి : మండలంలోని ముల్కనూర్ బస్టాండ్ అంబేద్కర్ కూడలి వద్ద మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీ రామారావు 27వవర్ధంతి వేడుకలు బుధవారం నిర్వహించారు. అనంతరం హాస్పిటల్ లో పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు ఎదులాపురం శంకర్ నగర బోయిన నాగరాజ్ రామ్‌సింగ్ నిరంజనా చారి వలబోజు రాజమౌళి గుడి కందుల వీరస్వామి పాల్గొన్నారు.

చెన్నారావుపేట : 1983 జనవరి 9 న ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసి ప్రజా శ్రేయస్సు కై ఎన్నో సంక్షేమ అభివద్ధి పథకాలను చేపట్టి రెండు రూపాయలకే కిలో బియ్యం అందించి అన్నార్తుల ఆకలి బాధలు తీర్చిన ఎన్టీఆర్ 27వ వర్ధంతిని మండల టిడిపి నాయకులు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. టిడిపి మండల అధ్యక్షుడు మల్లాడి వీర రెడ్డి, ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అల్లాడి నారాయణ, మండలం మైనార్టీ అధ్యక్షుడు జాన్మియా, కుక్కల సాంబయ్య, ఆవునూరు సాంబయ్య, చింతకింది అజేందర్, అడప మహేష్, జట్టబోయిన వినోద్, అడప సతీష్ లు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : కుళ్లిన రాజకీయ వ్యవస్థను ప్రక్షాళన చేసి నూతన రాజకీయ సంస్కతికి తెరతీసిన ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లాసాని నరసింగరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు 27వ వర్ధంతి వేడుకలను బుధవారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సమీపంలోని ఎన్టీఆర్ నగర్ లో ఘనంగా నిర్వహించారు. టిడిపి14వ డివిజన్ అధ్యక్షుడు పాషికంటి రమేష్ ఆదేశాల మేరకు జరిగిన వర్ధంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన టిడిపి సీనియర్ నాయకుడు లాసాని నర్సింగ రావు ఎన్టీఆర్ విగ్రహానికి గ్రామ అభివద్ధి కమిటీ ప్రతినిధులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పండ్లు, బిస్కెట్స్ పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ అభివద్ధి కమిటీ ప్రతినిధులు, యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.